Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ప్రజాభూమి కావలెను ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్ 95021 16677

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:96 Issue No.96 | బుధవారం Wednesday | ఆగస్టు 20, 2025 20 August 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## తీరం దాటిన వాయుగుండం

### ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు.. 24న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

❖ మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ ❖ అన్ని పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- వాయవ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 7కి.మీ వేగంతో వాయుగుండం కదిలినట్లు అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 35 నుంచి 45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.



24న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం: బుధవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. వాయుగుండం తీరం దాటే సమయంలో సముద్రం అలజడి దృష్ట్యా

మిగతా 2లో

## అమరావతిపై మీ ఏడుపులు ఇకనైనా ఆపండి



❖ గుంతల్లోకి నీరు వస్తే ఐకానిక్ భవనాలు మునిగిపోయినట్లేనా? ❖ పశ్చిమ బైపాస్ పై బ్రిడ్జి నిర్మించిన దగ్గర మట్టి అడ్డుగా ఉండటంతో కొండవీటి వాగు వరద నీరు నిలిచిపోయింది ❖ కారణాలు తెలియకుండా వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరు ❖ మంత్రి నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోన్న వైసీపీ నాయకులపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు...అమరావతిపై ఏడుపులు ఇకనైనా ఆపాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు...అమరావతిలో కొండవీటి వాగు నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో వరద నీరు నిలిచిపోయిన ప్రాంతాలను మంత్రి నారాయణ పరిశీలించారు...అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఎండీ లక్ష్మీ పార్ధసారధి తో కలిసి ఆయా ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు...విజయవాడ పశ్చిమ బైపాస్ పై ఈ - 11 రోడ్డు వద్ద కొండవీటి వాగుపై నేషనల్ హైవేస్ అధికారులు ఓ వంతెన నిర్మించారు...ఈ వంతెన నిర్మాణ సమయంలో అక్కడ మట్టిని అలాగే వదిలేయడంతో అక్కడే కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది..

మిగతా 2లో

## "అనంత"లో నేడు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

- అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

లోపలి పేజీలో



## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టం

❖ వాస్తవాలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తాం ❖ అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను అభత్రాభావానికి గురి చేస్తున్నారు ❖ ఎపి బ్రాండ్ ను దెబ్బతీసే రీతిలో సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ❖ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు ❖ శ్రీకాంత్ పెరోల్ రద్దు చేసి తిరిగి జైలులో పెట్టాం దానిపై విచారణ జరుగుతోంది రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక

మిగతా 2లో

## రాష్ట్రంలో రాజకీయ రాబందులు స్వైరవిహారం..



❖ అధికార పార్టీ ఎమ్మెల్యేలే మహిళలను వేధించడం సిగ్గుచేటు..: కూటమి పాలనపై ధ్వజమెత్తిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో రాష్ట్రంలో మహిళల రక్షణ గాల్లో దీపంలా తయారైందని వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో రాజకీయ రాబంధులు స్వైరవిహారం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అండతో ఏకంగా ఎమ్మెల్యేలే మహిళలపై వేధింపులకు పాల్పడ్డాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఇంకా ఏమన్నారంటే...మహిళలపై వేధింపులు రెడ్ బుక్ రాజ్యంగం:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళామణులకే అగ్రతాంబూలం అంటూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు చెప్పిన చమక్కులు చూశాం. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రతి ఆడపిల్ల బాధ్యత నాదే అంటూ పవన్ కళ్యాణ్ చెప్పిన డైలాగులు కూడా చూశాం.

మిగతా 2లో

## ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పేదల కోసమే

❖ సేవతో తృప్తి... సాయంతో సంతృప్తి ❖ సాయంతో పాటు...భరోసానూ ఇచ్చేలా మార్గదర్శులు బాధ్యత తీసుకోవాలి ❖ మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలి ❖ టీడీపీతోనే ఆడబిడ్డలకు అందలం ❖ ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరుతో పథకం తెస్తాం ❖ నేనూ మార్గదర్శినే...250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా ❖ పీ4 అమలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ద్రబాబు ❖ అడాప్ట్ ట్రీని కుప్పంలోని బంగారు కుటుం బానికి అందించిన సీఎం ❖ సాయం చేసి జీవితాలు బాగు చేస్తున్నారంటూ బంగారు కుటుంబాల భావోద్వేగం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయమూ పేదలను దృష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశా రు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."పేదరిక నిర్మూలన ఎన్టీఆర్ సిద్ధాంతం. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని భావించే సిద్ధాంతాన్ని బలంగా నమ్మి పరిపాలన చేస్తున్నాం.

మిగతా 2లో



## సింధు జలాల ఒప్పందం నెహ్రూ చారిత్రక తప్పిదం: మోదీ

న్యూఢిల్లీ:భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పి దానికి పాల్ప డ్డారని, తద్వారా దేశ రైతాం గానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావే శంలో మోదీ మాట్లా డుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజిం చారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యా నించారు.

మిగతా 2లో



ప్రజాభూమి
బుధవారం ,ఆగష్టు 20, 2025


# సంపాదకీయం

## చైనా-భారత్ సంబంధాల్లో కొత్త పరిణామాలు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్యయుద్ధం ప్రభావంతో భౌగోళిక రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ పరిణామాల మధ్య న్యూఢిల్లీ–బీజింగ్ సంబంధాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఉన్న వైరాన్ని పక్కనబెట్టి, పరస్పర సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.ఈ క్రమంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. భారత్‌కు అత్యవసరంగా కావలసిన ఎరువులు, టన్నెల్ బోరింగ్ యంత్ర పరికరాలు (TBM), రేర్‌ఎర్త్ ఖనిజాల సరఫరాకు చైనా అంగీకరించడం ఈ భేటీ ముఖ్యఫలితంగా నిలిచింది.

గత కొన్ని నెలలుగా భారత్‌కు చైనా ప్రత్యేక ఎరువుల ఎగుమతులను నిలిపివేసింది. అయితే ఇతర దేశాలకు మాత్రం అవే ఎరువులను సరఫరా చేయడం గమనార్హం. పండ్లు, కూరగాయలు, ధాన్య పంటల దిగుబడిని పెంచడంలో ఈ ఎరువులు కీలక పాత్ర పోషిస్తాయి. వీటి ఉత్పత్తి సామర్థ్యం భారత్‌లో పరిమితంగానే ఉండటం వల్ల 80 శాతం అవసరాలను చైనాపైనే ఆధారపడాల్సి వస్తోంది.

2023లో భారత్‌కు రావాల్సిన యూరియాను కూడా చైనాకు చెందిన రెండు పెద్ద కంపెనీలు నిలిపివేశాయి. దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. తాజాగా వాంగ్‌యీ పర్యటనలో ఎరువుల సరఫరా సమస్యపై జైశంకర్ ప్రస్తావించగా, చైనా ప్రభుత్వం సహకరించేందుకు సిద్ధమని తెలిపింది.తైవాన్ విషయంలో భారత వైఖరిలో ఎలాంటి మార్పు లేదని జైశంకర్ స్పష్టం చేశారు. తైపీలో భారత ప్రతినిధులు కేవలం ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల కోసం మాత్రమే ఉన్నారని ఆయన వాంగ్‌యీకి వివరించారు.నేడు సరిహద్దు సమస్యలపై ప్రత్యేక ప్రతినిధుల 24వ సమావేశం జరుగనుంది.

జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్‌తో వాంగ్‌యీ ఉదయం 11 గంటలకు భేటీ అయ్యారు.. ఈరోజు సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో కూడా ఆయన సమావేశమవుతారు. ఇరుదేశాల మధ్య ఏర్పడిన కొత్త అవగాహన ఒప్పందాలు, గత చర్చల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడమే వాంగ్‌యీ పర్యటన ప్రధాన ఉద్దేశమని చైనా వెల్లడించింది.

ముఖ్యంగా ఎరువులు, రేర్‌ఎర్త్ మినరల్స్ వంటి కీలక వనరుల సరఫరా పునరుద్ధరణతో భారత్–చైనా సంబంధాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకోవచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

మొదటిపేజీ తరువాయి

## తీరం దాటిన వాయుగుండం

గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. కృష్ణపట్నం, వాడరేవు, నిజాంపట్నం, మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టుల్లో 3వ నంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఈ నెల 24 ఆదివారం వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ పేర్కొంది.

ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద: మరోవైపు భారీ వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 3.25 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 6 లక్షల క్యూసెక్కులపైగా వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతోంది. శ్రీశైలం నుంచి ఐదున్నర లక్షల క్యూసెక్కులకు పైగా దిగువకు విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. వరద పెరుగుతున్నందున లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వాగులు, కాలువలు దాటేందుకు ప్రజలు యత్నించవద్దని చెబుతున్నారు.

పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద వరద ప్రవాహం: గోదావరిలో వరద ఉద్ధృతి పెరుగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం సాయంత్రానికి అడుగు మేర నీటిమట్టం పెరగడంతో ఆలయం పూర్తిగా నీట మునిగింది. పోశమ్మగండి నుంచి డి.రావిలంక వరకు రహదారి జలదిగ్బంధంలో చిక్కుకుంది. సీతపల్లి వాగుకు వరద ప్రవాహం పెరగడంతో పోలీసులు రాకపోకలను నిషేధించారు. వర్షాలకు తోడు మధ్యలో కుంట వద్ద శబరి వచ్చి కలవడంతో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద పెరిగే అవకాశం ఉందని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద సోమవారం రాత్రికి నీటిమట్టం 31.15 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 6.89 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళుతున్నాయి. ధవళేశ్వరం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## అమరావతిపై మీ ఏడుపులు ఇకనైనా ఆపండి

.దీంతో వంతెన దిగువ నుంచి నీరు వెళ్లే మార్గం లేక నీరుకొండ పరిసర ప్రాంతాల్లో పొలాల్లో వరద నీరు నిలిచిపోయింది....వాస్తవపరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి నారాయణ అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు...ప్రొక్లెయిన్ లు ఏర్పాటు చేసి మట్టి తొలగించడంతో పాటు జాతీయ రహదారి పై కూడా స్వల్పంగా గండి కొట్టి నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు...ఆ తర్వాత అక్కడికొచ్చిన మీడియాతో మంత్రి నారాయణ మాట్తడుతూ వైసీపీపై తీవ్రంగా మండిపడ్డారు.అమరావతిపై ఇకనైనా మీ ఏడుపులు ఆపాలంటూ వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.లేదంటే ఈసారి ఆ 11 సీట్లు కూడా ప్రజలు మీకివ్వరన్నారు...ఎక్కడైనా నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్లు రావా...?గుంతల్లోకి నీరు వస్తె ఐకానిక్ భవనాలు మునిగిపోయినట్లేనా?అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు..అమరావతిపై దుష్ప్రచారం చేస్తే ప్రజలు సహించరని అన్నారు...పశ్చిమ బైపాస్ పై బ్రిడ్జి నిర్మించిన దగ్గర మట్టి అడ్డుగా ఉండటంతో నీరు నిలిచిపోయిందన్న మంత్రి...అది కూడా కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందన్నారు.మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటికి వెళ్లిపోయిందన్నారు...ప్రస్తుతం కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిని వేగంగా తొలగించే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు మంత్రి..ఎవరెన్ని అనుకున్నా అమరావతి పనులు జరిగిపోతూనే ఉంటాయన్నారు..వచ్చే మార్చి నాటికి అధికారులు,ఉద్యోగుల క్వార్టర్లు కూడా సిద్ధం చేస్తున్నామన్నారు...రాజధాని మునిగిపోయిందని ప్రచారం చేస్తున్న వారు అమరావతికి వచ్చి పరిస్థితి చూడాలని మంత్రి సూచించారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టం

అభద్రతా భావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు.అంతేగాక ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.అమరావతి మునిగిపోయిందని విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి అనిత స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్షపార్టీ తట్టులేక పోతోందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తోందని హోం మంత్రి అనిత విమర్శించారు.ఇది ఆపార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దవా చేశారు.ఒక్క ఆగష్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, నేతన్నలకు, నాయి బ్రాహ్మణులకు 200 వరకూ ఉచిత విద్యుత్,స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిచండం జరిగిందని అన్నారు.

నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు 20 కోట్ల రూ.ల వరకూ లబ్ది పొందారని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఎపి బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసిపి వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.ఎపి బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సియం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటన్నారు.

అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృష్ణ రాజుపై కాదు ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజద్రోహం కేసులు పెట్టాలని అన్నారు.ఇకపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారని మంత్రి అనిత పునరుద్ఘాటించారు.అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసని అలాంటి శక్తులపై ఉక్కుపాదం మోపుతామని శాంతిభద్రతల విషయంలో రాజీలేదు హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం-ప్రస్తుతం జీవితఖైదు అనుభవిస్తున్నాడు:మంత్రి అనిత పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరుపుతున్నామని ఈసంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారి చెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపామని అన్నారు.

ఈఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్ కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హోంశాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నాని తెలిపారు.

## రాష్ట్రంలో రాజకీయ రాబందులు స్వైరవిహారం..

మొదటిపేజీ తరువాయి

కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 15 నెలలుగా రాష్ట్రంలో రాబందులు స్వైరవిహారం చేస్తున్నారు. పూర్తిగా పొలిటికల్ గవర్నెన్స్ నడుస్తోంది... రెడ్ బుక్ పేరుతో రాజ్యాంగ హక్కులను కూటమి సర్కారు కాలరాస్తోంది. ఉద్యోగులు, దళితులు, మహిళలపై చంద్రబాబు అండతో ఎమ్మెల్యేలు చేస్తున్న దాష్టీకాలకు అడ్డుఅదుపూ లేకుండా పోతుంది. ఏ అధికారం లేకున్నా ఉద్యోగులపై కూటమి ఎమ్మెల్యేలు అధికారం చెలాయిస్తున్నారు. తమ మాట వినని ఉద్యోగులపై వేధింపులు, బదిలీలు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఏకంగా ఓ మహిళా ప్రిన్సిపాల్ ను వేధించారు. పనులు పేరుతో ఎమ్మెల్యే కూన రవికుమార్ రాత్రి పది గంటల తర్వాత కూడా పనుల సాకుతో కార్యాలయానికి పిలిపించుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అనుచరులను పంపించి బెదిరిస్తారు. అర్ధరాత్రి వీడియో కాల్ చేస్తూ వేధిస్తున్నారు. ఏ ప్రభుత్వం లోనూ ఇలాంటి ప్రజాప్రతినిధులను చూడలేదు. తమ మాట వినకపోతే, తమకు నచ్చినట్టు చేయకపోతే బదిలీలు, బెదిరింపులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ఎమ్మెల్యేల కాళ్ల కింద అణిగిమణిగి ఉండేలా పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుంది. రేషన్ కార్డుల దగ్గర నుంచి ఏ అర్జీ పెట్టుకోవాలన్నా మహిళలు ఎమ్మెల్యేల దగ్గరకే వారి అనుచరుల దగ్గరకో వెళ్లి మొరపెట్టు కోవాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొంది. గతంలో ఈ పరిస్థితి ఎప్పుడూ లేదు. చివరకు ఉద్యోగులకు నిబంధల ప్రకారం, తమ హక్కుగా రావాల్సిన దాన్ని పై అధికారులు చేయాలన్నా కూడా.. ఎమ్మెల్యేల దగ్గరకు వెళ్లి అడుక్కునే పరిస్థితికి తీసుకొచ్చారు. ఉద్యోగ భయంతో తమ ప్రాణాలకు హాని తలపెడుతున్నారని పోలీసులకు మొరపెట్టుకున్నా కూడా పట్టించుకోని పరిస్థితి చూస్తున్నాం అని ఆమె అన్నారు.

## ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పేదల కోసమే

మొదటిపేజీ తరువాయి

అందుకే ప్రతినిత్యం పేదల కోసమే ఆలోచన చేస్తున్నాం. పేదల అభ్యున్నతికే నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చింది. ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం. సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ఇటీవలే ఓ అజ్ఞాత భక్తుడు తాను స్థాపించిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ. 140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని తిరుమల వెంకన్నకు ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున విరాళం ఇచ్చినా.. తన పేరు బయటకు తీసుకురావద్దని కోరారు.

ఇలా కొంత మంది తమకు తోచిన రీతిలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా.. రాని తృప్తి, సంతృప్తి పేదలకు సేవ చేసినా.. సాయం చేసినా కలుగుతుంది.చెప్పడమే కాదు... చేసి చూపి స్తున్నాను...“నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మానవత్వం ఉన్న మనుషులుగా బతకాలి. చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలి. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. అందుకే సమాజం కోసం పని చేయాలని కోరుతున్నాను. పీ4 అమలు విషయంలో ఇకపై ప్రతి రోజూ మానిటరింగ్ ఉంటుంది... మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుంది.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఆదాయం ఉండాలి... పేదలకు సేవ చేయాలనే తపన ఉండాలి “పేదలకు సేవ చేయాలన్నా... సంక్షేమం అందించాలన్నా... సంపద సృష్టించాలి.

ఆదాయాన్ని తీసుకురావాలి. పేదలకు మేలు చేయాలనే మనస్సు ఉండాలి. అప్పుడే సంక్షేమం అందివ్వగలం. ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నాం. సంపదను సృష్టికి కృషి చేస్తున్నాం. సంపద సృష్టించి.. ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం మాది. ఈ నెలలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి నెలా ఇచ్చే పెన్షన్లు ఇచ్చాం, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం. తల్లికి వందనం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేశాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశాం. ఆడబిడ్డలతో సహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలి...ఉద్యోగం, ఉపాధి పొందాలి. ఉపాధి నిమిత్తం వెళ్లే ఆడబిడ్డలకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇలాంటి ఎన్నో పథకాలు పేదలకు అందించాలంటే దూరదృష్టి కావాలి.

అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించాం. విజన్ 2020 రూపొందిస్తే ఆనాడు అందరూ విమర్శించారు. కానీ ఆనాడు నేను చెప్పిన దానికంటే.. తెలంగాణ, హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు విజన్ 2047 రూపొందించాం. 2047 పెద్ద దూరం లేదు 22 ఏళ్లు మాత్రమే ఉంది. ఈ ప్రణాళికలు నిజం కావాలంటే... ప్రభుత్వాల్లో కంటిన్యూటి ఉండాలి. ప్రస్తుతం హెచ్‌సీఎల్ వంటి సంస్థ గన్నవరంలో 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. 2019లో ప్రభుత్వం కొనసాగిఉంటే...మరింత మందికి ఉద్యోగాలు ఇచ్చేది..ఉపాధి చూపించేది. అం దుకే అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు.” అని చంద్రబాబు చెప్పారు.ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని“ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్య క్రమాన్ని చేపట్టనున్నాం.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం. పేద ప్రజల కోసం.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.” అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్య క్రమంలో విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా చంద్రబాబు ముఖాముఖి నిర్వహిం చారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు సౌదీ ఆరేబియాకు చెందిన తెలుగువారు ముందుకు వచ్చాయి. వారితో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన ప్రతినిధులు భావోద్వేగానికి గురయ్యారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో కృష్ణా జిల్లావాసి పావని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అలాగే కుప్పంలో తాను దత్తత తీసుకున్నదానికి సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుం బాలకు ముఖ్యమంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవి కుమార్, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింధు జలాల ఒప్పందం నెహ్రూ చారిత్రక తప్పిదం: మోదీ

మొదటిపేజీ తరువాయి

ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు.

రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. <

వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

# ప్రజాభూమి

## ఎన్టీఆర్, కృష్ణ 3

బుధవారం,20,ఆగస్ట్ 2025


## ఇంద్రకీలాద్రి ఉచిత వైద్యశాల పనితీరుపై ఆరా

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



ఇంద్రకీలాద్రికొండ పై దేవస్థానము లో ఉన్న ఉచిత వైద్యశాల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా, మెడికల్ ప్రాక్టీషనర్ కనక రావు మరియు నర్సింగ్ సిబ్బంది వైద్యశాల రోజువారీ కార్యకలాపాలను వివరించారు. దేవాలయం సందర్శించే భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం,భక్తులకు ఉత్తమమైన సేవలను అందించడానికి ఈ వైద్య కేంద్రం సేవలు అందించబడుతున్నాయని తెలియజేసారు.ఆలయం భక్తులకు ఉచిత దర్శనం, ప్రసాదం, అన్నదానం (ఉచిత భోజనం), సమాచార కేంద్రాలు, క్లోక్ రూమ్‌లు మరియు తలనీలాలు సమర్పించే సౌకర్యాలు మరియు ఇతర సేవలను ఈ.వో. వి.కె. సీనా నాయక్ ఆదేశాల మేరకు ఆలయ నిర్వహణ భక్తులకు అందించే సేవలను మెరుగుపరచడానికి కృషి చేస్తోంది.

## ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

**– సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్**

**– ఘనంగా 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు.186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టుకొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటుందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటో గ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటున్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్‌కుమార్ అన్నారు.

**ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఫొటో జర్నలిస్టులు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ.. లోటుపాట్లు ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు.

## ప్రజల ఎక్స్ (ట్విట్టర్) పోస్ట్‌పై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్

**ధర్మవరం చంద్రబాబు నగర్ రోడ్ల సమస్యపై మంత్రి సత్వర స్పందన**

**వర్షంలో రోడ్ల దుస్థితి -వెంటనే చర్యలకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి సత్యకుమార్**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని చంద్రబాబు నగర్ ప్రాంతంలో వర్షం కారణంగా రోడ్ల దుస్థితి వెలుగులోకి వచ్చింది.వర్షపు నీరు నిల్వ ఉండటంతో రహదారులు మురికిగా,జారి పడేలా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానికులు ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ ప్రస్తావించారు.ఆ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించారు. ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ను మరియు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ ని అప్రమత్తం చేస్తూ, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలనే ఆదేశాలు జారీ చేశారు.మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌తో కలిసి చంద్రబాబు నగర్‌లో రోడ్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమగ్రంగా గమనించి, తక్షణమే పరిష్కార పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ధర్మవరం ప్రజలు సమస్యలను ఎప్పుడైనా నేరుగా మంత్రి కార్యాలయానికి తెలియ జేయవచ్చని, ప్రజల సంక్షేమమే మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రథమ కర్తవ్యమని హరీష్ బాబు భరోసా కల్పించారు.

## ధర్మవరంలో బీజేపీలో చేరికలు - అభివృద్ధి దిశగా ముందడుగు

**అభివృద్ధి దిశగా ముందుకు రావాలనుకునే ప్రతి ఒక్కరికీ బీజేపీలో స్థానం హరీష్ బాబు**

**వెంటిలేటర్‌పై వైసీపీ - కేతిరెడ్డిపై హరీష్ బాబు ఘాటు వ్యాఖ్యలు**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరంలోని 18వ వార్డ్ గాంధీనగర్‌కు చెందిన సర్వేయర్ కృష్ణమూర్తి,వైసీపీ నాయకుడు జానకి కంబగిరి అనుచరులు, మిత్రబృందంతో కలిసి మంగళవారం బీజేపీలో చేరారు. మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు వారికి కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనుకునే ప్రతి ఒక్కరికీ బీజేపీలో స్థానం ఉందని, అభివృద్ధి ఆకాంక్షతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ రాజకీయాలపై స్పందించిన ఆయన,చిన్నప్పటి నుంచీ మనం క్రీస్తు పూర్వం %-% క్రీస్తు శకం అని చదువుకున్నట్లే ఇవాళ దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ తర్వాత %-% బీజేపీ ముందు అనే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీపై చర్చ లేపుతున్నా, అసలు ఈ దేశంలో ఓట్ల చోరీకి మూలకర్తలుగా ఉన్నవారు కాంగ్రెస్ నేతలేనని విమర్శించారు. స్వాతంత్ర్యం అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ 12 ఓట్ల తేడాతో గెలిచినా, జవహర్లాల్ నెహ్రూనే ప్రధానమంత్రిగా దేశ ప్రజలపై రుద్దిన చరిత్ర కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు.ఈ దేశంలో పారదర్శకమైన పాలనను అందిస్తున్న నరేంద్ర మోడీ వంటి నాయకుడిని దెబ్బతీయడమే కాంగ్రెస్ కుట్ర అని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవర్తన చులకనగా ఉందని, రాహుల్ గాంధీకి రాజకీయ అవగాహన లేదని, నైతిక విలువలు లేకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మంత్రి సత్యకుమార్ యాదవ్ కుమార్తె సంస్కృతి పేరుమీద నడుస్తున్న సంస్కృతి సేవా సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, వినికిడి లోపం ఉన్నవారికి హియరింగ్ మిషన్ పంపిణీ, నిరుపేదలకు మోకాళ్ల శస్త్ర చికిత్స కోసం వైద్యసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలో చేనేత క్లస్టర్, ఆయుర్వేదిక్ కళాశాల నిర్మాణం, బత్తలపల్లి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు వంటి ప్రాజెక్టులు త్వరలోనే రూపుదిద్దుకుంటాయని,ఇది మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధి దృష్టికోణానికి నిదర్శనమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు,రూరల్ అధ్యక్షులు చంద్ర, శ్యామ్ రావు, కంచం లీలావతి, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, చంద్రమౌళి, పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, జూటూరు వెంకటేష్, శివశంకర్, తులసీదాస్, కుంచపు నారప్ప, గంగాధర్ మహాలక్ష్మి, రాధమ్మ, నాగరత్నమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్లాంట్‌పై దుష్ప్రచారానికి తెరదించాలి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణపై దుష్ప్రచారానికి తెరదించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటైజ్ అవుతుందంటూ వైసీపీకి అనుబంధంగా ఉన్న కొంతమంది నాయకులు, కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా నిరాధారం. ఉక్కు ఆంధ్రులోకమనే నినాదాన్ని నమ్మి పోరాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, విశాఖ ఉక్కు ప్లాంట్ ఎప్పటికీ ప్రైవేటీకరణ కాదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో కీలకపాత్ర పోషించారు" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు సమకూర్చి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు తెచ్చి ప్లాంట్‌కి ఆర్థిక ఊపిరి ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా భరోసా కల్పించారని స్పష్టం చేశారు. 1998లో అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధాని ఉన్న సమయంలోనూ, విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు అప్పటి నేతలు కలసి రూ.1,350 కోట్లు తెచ్చి కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎంపీ భరత్ తో పాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ సహకారంతో భారీ నిధులు సమకూర్చినందువల్లే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు. కొందరు కార్మిక సంఘ నేతలు ప్లాంట్ మొత్తం ప్రైవేటీకరణ అవుతుందని సృష్టిస్తున్న అపోహలకు వాస్తవ ఆధారం లేదని స్పష్టం చేశారు. కొంతమంది కాంట్రాక్ట్ వర్కలను మెరుగైన సేవలు అందించేలా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఇది కొత్త విషయం కాదని, గతంలో కూడా ఇదే విధానం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్‌లో 15 వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సహకారంతోనే ఉత్పత్తి కొనసాగుతోందని వివరించారు. ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉన్నాయి. అందులో రెండు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిస్తేనే బ్రేక్‌ఈవెన్ సాధ్యమవుతుందని, ప్రస్తుతం పూర్తి సామర్థ్యంతో పని చేయడం వల్ల లాభాల్లోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. నెలకు రూ.240 కోట్ల జీతభత్యాల భారం ఉన్నప్పటికీ, పూర్తి స్థాయి ఉత్పత్తితోనే నెలకు రూ.100 నుండి రూ.200 కోట్లు లాభాలు సాధ్యమని వివరించారు. ఇక వైసీపీ పాలనలో 2020%-%25 మధ్యకాలంలో ప్లాంట్ కేవలం 20%-%30 శాతం సామర్థ్యంతోనే నడిచిందని, ఒక్క బ్లాస్ట్ ఫర్నెస్ మాత్రమే రన్ చేయడం వల్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ సమయంలో కొందరు కార్మిక నాయకులు కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో రూ.3 నుండి రూ.8 లక్షల వరకు వసూలు చేసి, వందలాది మంది "బ్రాస్ట్ వర్కర్స్" పేరుతో జీతాలు తీసుకునేలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై కఠిన విచారణ తప్పదని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో లాభాల్లోకి తీసుకెళ్లడం కూటమ ప్రభుత్వ లక్ష్యమని, అది ఎప్పటికీ పబ్లిక్ సెక్టార్‌లోనే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని, 8,000 మంది నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఇప్పటికే కేంద్రాన్ని ఒత్తిడి తీసుకొచ్చామని పేర్కొన్నారు. అదేవిధంగా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు వ్యాప్తి చెందడం రాష్ట్రానికి ప్రమాదకరమని నేతలు హెచ్చరించారు. "అజ్ఞానం కన్నా తప్పుడు జ్ఞానం ప్రమాదకరం" అని చెబుతూ, ఎవరైనా సమాచారాన్ని పంచే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వరద ముంపు, విశాఖ స్టీల్ ప్రైవేటైజేషన్ వంటి దుష్ప్రచారాలు వైసీపీకి అనుబంధమైన వ్యక్తుల వల్లనే జరుగుతున్నాయని, ఇటువంటి ప్రయత్నాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనేత, మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి, పబ్లిక్ సెక్టార్ బలోపేతం, నిర్వాసితులకు న్యాయం, కార్మికుల సంక్షేమం అన్నీ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు.

## పవిత్రోత్సవాలకు అంకురార్పణ

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:

కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో మంగళవారం సాయంత్రం పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామి, అమ్మవార్లను మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, శుద్ధి జరిగింది. ఉదయం 10 గంటలకు ఆచార్య రుత్విక్ వరణం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి మేదినీ పూజ, మృత్సంగ్రహణం, సేనాధిపతి తిరువీధి ఉత్సవం, అంకురార్పణం నిర్వహించారు.ఆగస్టు 20వ తేదీన ఉదయం మూలవర్లకు తిరుమంజనం, పవిత్రాల సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు తిరువీధి ఉత్సవం, యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక ఇటువంటి దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## అన్నదాన ట్రస్ట్ కు రూ. 1,00,008 విరాళం

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడలోని ఇంద్రకీలాద్రి, దుర్గ గుడి అన్నదాన ట్రస్ట్ కు కడియాల శాంతి సుభాష్ గారు రూ. 1,00,008 విరాళం ఆలయ కార్యనిర్వహణాధికారి వారిని కలిసి విరాళము అందజేసినారు. వీరి అడ్రస్సు రామవరప్పాడు

## ఘనంగా పెందుర్తి లయోలా వృద్ధాశ్రమంలో 186వ చాయ చిత్ర దినోత్సవం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పెందుర్తి లయోలా వృద్ధాశ్రమం లో 186వ చాయ చిత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు పెందుర్తి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు లయోలా వృద్ధాశ్రమంలో 186వ ఛాయాచిత్ర దినోత్సవం లయోలా వృద్ధులతొ కలిసి ముందుగా లూయిస్ దాగూరే చిత్రపటానికి పెందుర్తి అసోసియేషన్ ప్రెసిడెంట్ సరగడం రాము, సెక్రెటరీ పెంట ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ రమణ, అసోసియేషన్ సీనియర్ అడ్వైజర్ ఎస్. ఆర్.సి, మోహన్, మరియు ఫోటోగ్రఫీ మిత్రులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ కార్యక్రమం జరిగింది అలాగే మధ్యాహ్నం ఆశ్రమంలో ఉన్న వృద్ధులు అందరికీ ఒక పూట భోజనం సదుపాయం కల్పించిన పెందుర్తి ఫోటోగ్రఫీ అసోసియేషన్, ప్రెసిడెంట్ సరగడం రాము మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్న సోదర ఫోటోగ్రాఫర్లకు ముందుగా 186వ ఛాయా చిత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫోటోగ్రఫీ వృత్తి అంటే ఒక వైట్ కలర్ జాబ్ లాంటిదని ఎవరి మీద ఆధారపడకుండా తన కాలు మీద తాత నిలబడే వృత్తిని ప్రతి సంవత్సరం లయోలా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు రొట్టె పంచే కార్యక్రమం చేపడుతున్నామని ఇలా వృద్ధులకు ప్రతి సంవత్సరం లయోలా వృద్ధాశ్రమంలో చేయడం ఆనవైతిగా కొనసాగిస్తున్నామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పెందుర్తి పర్సనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు, లక్ష్మణ్, కృష్ణ, రమేష్, శ్రీను, వెంకటేష్, నాయుడు, రమణ, వెంకటేశ్వర స్టూడియో రమణ, శివ, సంతోష్, శేషు, సురేష్, ధనరాజ్, రామకృష్ణ పాల్గొన్నారు

## కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికల మిస్సింగ్ కేసు చేదించిన విశాఖ పోలీసులు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



గేదెల ప్రీతి 10 .. గేదెల శృతి..9 ఇంటిలో ఉండగా సాయంత్రం డ్యూటీ నుంచి వచ్చిన తల్లి కి తమపిల్లల కనిపించకపోవడంతో కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు... కంచరపాలెం సీఐ రవికుమార్ ఈ విషయంపై ఉన్నత అధికారులకు తెలపగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంక బ్రత బాగ్చి మూడు టీం లను ఏర్పాటు చేశారు. బీచ్ ప్రాంతంలో ఒక టీం గాలిస్తుండగా కంచరపాలెంలో ఎస్సై దివ్యభారతి ఆధ్వర్యంలో ఓ టీం జల్లెడ పట్టారు. మరో టీం రైల్వే స్టేషన్ ప్రాంతంలో వెతుకుతుండగా, కంచరపాలెం రామ్మూర్తి పంతులుపేట వద్ద ప్రీతి శృతి ఉన్నట్లుగా సమాచారం రావడంతో ఎస్సై దివ్యభారతి హుటాహుటిన వెళ్లి చిన్నారులను బుజ్జగించి తల్లికి అప్పచెప్పారు.ఈ మిస్సింగ్ కేసులో పోలీస్ కమిషనర్ డాక్టర్ శంక బ్రత బాగ్చి చొరవతో 12 గంటల్లో చేదించిన పోలీసులకు తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## 30 వ తేదీ న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం లో భారీ సభ ఏర్పాటు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




మంత్రి పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పౌరు గ్రంథాలయం లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలు ప్రస్తావించారు రాష్ట్ర స్థాయి నాయకులు సమావేశం కోసం జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 30 తేదీన సమావేశం.గత వైసీపీ పాలన లో అవినీతి ను ఎండకట్టిన పార్టీ జనసేన. కూటమి పార్టీ నిలబడానికి కృషి చేసిన నాయకుడు పవన్ కళ్యాణ్.ప్రభుత్వం లో ఉప ముఖ్యమంత్రి గా మంచి పాలన అందిస్తున్న నాయకుడు పవన్.ఇచ్చిన హామీలు ను అమలు చెయ్యటం లో ప్రభుత్వం ముందు ఉన్నది.ప్రభుత్వం పథకాలు ను ప్రజలు కు చేరే వేసే లా చూస్తున్నాం.ఏడాది పాలన పూర్తి కావటం తో జనసేన కార్యకర్తలు నాయకులు తో సమావేశం ఏర్పాటు కృషి చేస్తున్నాం.ఈ నెల 30 వ తేదీ న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం లో భారీ సభ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రం నలుమూలల నుండి భారీ గా జనసేన కార్యకర్తలు , వీర మహిళలు, పాల్గొంటారు. విశాఖ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో 30 వ తేదీ న ఆత్మీయ సమావేశం.పవన్ కళ్యాణ్ నుండి కింద స్థాయి కార్యకర్త పాల్గొనే లా ఏర్పాట్లు చేస్తున్నాం.14000 మంది వాలంటీర్లు తో ఏర్పాట్లు పరివేక్షణ చేస్తున్నాం..

## సృజనాత్మక ఆలోచనలకు రైజ్ ఫర్ యూ

**– విద్యార్థులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు, సరికొత్త సృజనాత్మక ఆలోచనలతో ప్రాజెక్టుల రూపకల్పనకు హెచ్‌సీఎల్ సంస్థ రైజ్ ఫర్ యూ (RISE4U) కార్యక్రమం దోహదపడుతుందని.. ఔత్సాహికులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.మంగళవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశను హెచ్‌సీఎల్ సంస్థ ప్రతినిధులు కలిశారు. రైజ్ ఫర్ యూ కార్యక్రమానికి సంబంధించిన విశిష్టతను వివరించారు. 40 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ ఫైనలియర్ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ( 9849465427) సంప్రదించవచ్చన్నారు. ఇదేవిధంగా ఈ నెల 12న ఎన్‌టీఆర్ వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో శాండ్ స్పేస్ టెక్నాలజీకు ఎంపికైన అభ్యర్థులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, మేనేజర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు 4

బుధవారం, 20 ,ఆగస్ట్ 2025


## విశ్రాంత ఉపాధ్యాయుడు ఆంద్ర బాల భాస్కరరావు మృతి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



విశ్రాంత ఉపాధ్యాయుడు ఆంధ్ర బాల భాస్కరరావు(79) తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. కొద్దిరోజుల క్రితం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన భాస్కరరావును గుంటూరు ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, సోమవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుట్టాయిగూడెంకు చెందిన ఉపాధ్యాయుడు ఆంద్ర బాల భాస్కరరావు ఏజెన్సీ ప్రాంత వాసుల్లో భాస్కరరావు మాస్టారుగా చెరగని ముద్ర వేసుకున్నారు. భాస్కరరావు మాస్టారు వద్ద విద్యాభ్యాసం చేసిన పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలకు కనీస రహదారి సదుపాయం లేని రోజుల్లో ఏజెన్సీ కొండ ప్రాంతాల గ్రామాల్లో కాలినడకన, సైకిల్ మీద ప్రయాణించి, ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనిమన్నారు. ఎందరో గిరిజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయుడిగా తన సర్వీసు మొత్తం ఏజెన్సీ ప్రాంతంలోనే గడిపినట్లు చెబుతున్నారు. ఆయన దగ్గర విద్యను అభ్యసించిన వారిలో ఎందరో ఉన్నత ఉద్యోగాలలోనూ, రాజకీయాల్లోనూ ఉన్నత స్థితికి చేరుకున్నారని చెప్పారు. భాస్కరరావు మాస్టారుకు భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె సంతానం కాగా, పెద్ద కుమారుడు ఆంద్ర శేషు కుమార్ కొద్దికాలం మృతి చెందారు. భాస్కర రావు మాస్టరు మృతి పట్ల డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

## మూగజీవాలను పొట్టన పెట్టుకుంటున్న వీధి కుక్కలను నియంత్రించండి



ప్రజాభూమి, వి.ఆర్.పురం, మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో వీధికుక్కలు విపరీతంగా వీరంగం సృష్టిస్తూ మూగజీవాలను పొట్టన పెట్టుకుంటున్న కుక్కలను సంబంధిత అధికారులు నియంత్రించాలని, రేఖపల్లి గొర్రెల కాపరులు డిమాండ్ చేశారు. ఇటీవల వీధికుక్కలు దాడిచేసి ఇద్దరు గొర్రెలను చంపేశాయి, ఈ ఘటనలో బాధితుడు కంపసాటి లక్ష్మణ్ రావు అనే రైతు తీవ్రంగా నష్టపోయాడు. గత కొన్ని రోజులుగా ఇదే తరహాలో పశువులపై వీధికుక్కలు దాడులు కొనసాగిస్తున్నట్టు గొర్రెల కాపరులు చెబుతున్నారు. గొర్రెల కాపరులు స్థానిక గ్రామపంచాయతీ అధికారులను, గ్రామ పెద్దలను సంప్రదించి వీధికుక్కలను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వీధికుక్కల ఉనికి వల్ల గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు, గొర్రెల కాపరులు భయాందోళనకు గురవుతున్నారని, తమ జీవనాధారమైన పశువులను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పంచాయతీ అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటారనే నమ్మకంతో రైతులు ఎదురుచూస్తున్నారు.

## తిరుమలలో భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు నీటి నిల్వలు - అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

ప్రజా భూమి, తిరుమల



తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో, తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి నిల్వలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో అదనపు ఈవో తిరుమల, తిరుపతి ప్రాంతాలలోని అన్ని డ్యాములలో నీటి లభ్యత, వినియోగంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమీక్షలో భాగంగా అదనపు ఈవో మాట్లాడుతూ, తిరుమలలోని డ్యాముల దృఢత్వంపై సమగ్ర నివేదిక అందించాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత నీటి నిల్వలు 2025 డిసెంబర్ వరకు భక్తుల అవసరాలకు సరిపోతాయన్నారు.తిరుమలలో గోగర్భం, కుమారధార, పసుపుధార, పాపవినసనం, ఆకాశగంగ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ లలో ప్రస్తుతం భక్తుల అవసరాలకు తగిన నీటి నిల్వలు ఉన్నాయన్నారు.భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం పెంచుకోవడానికి అవకాశాలను పరిశీలించాలన్నారుతిరుమలలోని వాణిజ్య సంస్థల నీటి బకాయిలను సకాలంలో వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ ఈ ఈ సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హాస్టళ్లను తనిఖీ చేసిన వైద్య అధికారి డా. శిరీష..!

ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హాస్టల్లోను మంగళవారం వైద్యాధికారి డాక్టర్ శిరీష సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె ద్వారక నగర్‌లోని ప్రభుత్వ మహిళా కళాశాల హాస్టల్, బి.సి. బాలికల హాస్టల్, ప్రభుత్వ బాలుర హాస్టల్, బి.సి.–ఐడబ్ల్యుహెచ్‌సి బాలికల హాస్టల్‌లలోని వంట గదులను పరిశీలించారు.ఈ సందర్శనలో భాగంగా, ఆమె విద్యార్థులకు ఆరోగ్య విద్యను బోధించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున, కాచి చల్లార్చిన నీటినే తాగడం ద్వారా టైఫాయిడ్, కామెర్లు, అతిసార వంటి వ్యాధులను నివారించవచ్చని ఆమె సూచించారు. అంతేకాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలసిన ఆవశ్యకతను కూడా ఆమె నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాసుదేవరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి నఫీసా, ఏఎన్‌ఎం కుమారి, ఆశా కార్యకర్త శోభా పాల్గొన్నారు.



## రాయలసీమలో నాలుగు కొత్త జిల్లాలు ప్రకటించాలి :గుంతకల్లు కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చెయ్యాలి

### వైఎస్సార్సీపీ ఐటీవిభాగం జిల్లాఅధ్యక్షుడు వై. రాజశేఖరరెడ్డి

ప్రజాభూమి, అనంతపురము



దేశంలోనే అత్యంత వెనకబడిన ప్రాంతం రాయలసీమ అని మొత్తం పన్నెండు జిల్లాలు ఏర్పాటు చేసేంత విశాలమైన ప్రదేశం రాయలసీమ అని వైఎస్సార్సీపీఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం గుత్తి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో గుంతకల్లు కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో గుంతకల్లు కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తే ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఇప్పటికే గుంతకల్లులో రెవెన్యూ డివిజన్ కూడా ఏర్పాటు చేశారని, గుంతకల్లు కేంద్రంగా రైల్వే డివిజన్ కూడా ఉందని , కనుక వెంటనే గుంతకల్లు కేంద్రంగా జిల్లాను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.అనంతపురం జిల్లా దేశంలోనే పెద్ద జిల్లాలో ఒకటిగా ఉందనీ, అనంతపురం జిల్లాను మూడు జిల్లాలుగా విభజించవచ్చని , గత ప్రభుత్వం రాయలసీమలో నాలుగు కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని, అనంతపురం జిల్లాలో ఇప్పటికే సత్యసాయి జిల్లాను ఏర్పాటు చేశారు కనుక గుంతకల్లు కేంద్రంగా మరో జిల్లాను ప్రకటించాలన్నారు .దేశంలో అత్యల్ప వర్షపాతంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉంది. ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు కట్టి హంద్రీనీవా కాల్వను వెడల్పు చేసి తాగుసాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, సోషల్ మీడియా తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి, పెద్దవడుగూర్ మండల అధ్యక్షుడు సుబ్బు ఆచారి, జ్ఞానేశ్వర్ రెడ్డి, సునీల్ కుమార్, అరుణ్ బాలికొండ, తదితరులు పాల్గొన్నారు.

## 23న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలి

### - వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము



ఈ నెల 23వ తేదీన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో యాక్టివిటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై డ్వామా పిడి, జడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, డిఎల్పీఓలు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆగస్టు నెలకు థీమ్ 'వర్షాకాలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం' (మాన్సూన్ హైజిన్)గా నిర్ణయించడం జరిగిందని, వర్షాకాలంలో వరదలు, నీటి నిల్వలు నివారించడం, మరియు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందులోభాగంగా మురుగునీటి కాలువలను శుభ్రపరచడం, నీటి నిల్వల నివారణ, వెక్టార్ నియంత్రణ చర్యలు, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన పర్యవేక్షణ, నివేదికను పిఆర్ వన్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఐజిఓటి కర్మయోగి కార్యక్రమం కింద ప్రతి ఉద్యోగి కూడా కొన్ని శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాల్సి ఉందని, పెండింగ్ ఉన్న అందరూ శిక్షణలు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య గార్బేజ్ తొలగింపు, ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ 100 శాతం చేపట్టేలా డిఎల్డిఓలు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ కింద వ్యక్తిగత సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్ల గ్రౌండింగ్, పెండింగ్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు.గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) అంశాలలో భాగంగా తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్, చైల్డ్ ఈకేవైసీ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలన్నారు. స్కూల్ చిల్డ్రన్, తల్లుల ఎన్పీసీఐ ఇనాక్టివ్ కు సంబంధించి 612 పెండింగ్ ఉన్నాయని, వాటిని 24 గంటల్లోగా పూర్తి చేయాలన్నారు. మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ వెంటనే రేపటిలోగా పూర్తి కావాలని ఆదేశించారు. సిటిజెన్ ఈకేవైసి రిపోర్ట్ లను రోజుకు పదివేల చొప్పున లక్ష్యం నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. ఆధార్ సీడింగ్ వాహన్ డేటా పెండింగ్ ను పూర్తి చేసేందుకు రోజు మానిటర్ చేయాలని, ఏపీ సేవా సర్వీసెస్ చార్జీల పెండింగ్ పేమెంట్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, ఆధార్ నోడల్ అధికారి, డ్వామా పిడి, జడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, డిఎల్పీఓలు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, తదితరులు పాల్గొన్నారు.

## "అనంత"లో నేడు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం- అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



ఈ నెల 20వ తేదీన (బుధవారం) రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నామని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 20వ తేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను అమరావతి నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతపురం జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ నుంచి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా పరిశ్రమల యాజమాన్యాలు, తదితరులు పాల్గొంటారన్నారు. ఈ నేపథ్యంలో జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఆవిష్కరణ, స్టార్టప్‌లు, నైపుణ్య అభివృద్ధి, ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో, సిలికాన్ వ్యాలీ తరహా ఇకోసిస్టమ్‌ను సృష్టించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్)లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి వంటి నగరాలతో పాటు అనంతపురం ఒక కీలక కేంద్రంగా ఎంపికైందన్నారు. ఈ సెంటర్ లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సెంటర్ వద్ద నాటిన మొక్కలను సంరక్షించాలని హార్టికల్చర్ డిడికి సూచించారు. సెంటర్ లో ఇంటర్నెట్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, నగర పాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, ఎస్కే యూనివర్సిటీ అధికారి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి వీధిలో గ్రామ సమైక్య సమావేశంనిర్వహించిన డాక్టర్ కుసుమ..!

ప్రజా భూమి ,చంద్రగిరి:



చంద్రగిరి కోలొకేటడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చంద్రగిరి రెడ్డి వీధి లో వైద్యాధికారి కుసుమ ఆధ్వర్యం లో జరిగిన గ్రామ సమాఖ్య సమావేశము నందు జిల్లా వైద్య శాఖ డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ డెంగ్యూ మలేరియా వ్యాధులు లక్షణాలు దోమల నివారణ చర్యలు టీనేజ్ ప్రెగ్నెన్సి, బాల్య వివాహాలు తదితర విషయాల పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని కనుక నీటిని కాచి చల్లార్చి తాగాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పరిసరాలలో నీరు నిలువ ఉన్నట్లైతే దోమలు వృద్ధి చెందుతాయని,దోమకాటు వలన మలేరియా,డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. జ్వరము, తల నొప్పి, కండరాల నొప్పి, వాంతులు, కంటి లో నొప్పి మొదలైన లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అనగా పరిసరాలలో ముఖ్యం గా కొబ్బరి చిప్పలు, టైర్లు,తొట్టెలు మొదలైన వాటి లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం, పచ్చివేపాకు పొగ వేసుకోవడం,కిటికీ లకు మెష్ లు బిగించుకోవడం వంటివి చేయాలని తెలిపారు. అమ్మాయికి వివాహ వయస్సు 21 సంవత్సరాలు అని ఆలోపు వివాహం చేస్తే శారీరకంగా మానసికంగా ఎదుగుదల లేక పోవడం వలన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని కనుక బాల్య వివాహాలు కూడ దని తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్యామల హెల్త్ సూపర్ వైజర్, శమంతి ఎమ్మిల్ హెచ్పి, పావని, మంజుల ఆరోగ్య కార్యకర్తలు, శశి కళ ఆశ కార్యకర్త సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న గోదావరి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





అల్పపీడన ద్రోణీ ప్రభావముతో నాలుగు రోజులుగా వర్షాలు దంచి కొడుతున్నాయి, రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతంగా పడుతున్న వర్షాల ప్రభావంతో గోదావరి శబరి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి శబరి నదుల పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మండలం వద్ద గోదావరి వరద ఉధృతి స్వల్పంగా పెరుగుతుంది. పెరిగిన వరద ఉధృతి మండలం వద్ద మంగళవారం సాయంత్రానికి 16.71 మీటర్ల చేరుకొని ప్రవహిస్తుంది. అలాగే మండలానికి ఎగువున భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద ఉధృతి స్వల్పంగా పెరుతుంది సాయంత్రాని భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద ఉధృతి 36.30 అడుగులకు చేరుకొని స్వల్పంగా పెరుగుతూ ప్రవహిస్తుంది. అదేవిధంగా మండలంలో ఆరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు ఉధృతంగా పొంగి ప్రార్థిస్తున్నాయి, చెరువులు అన్ని వర్షపు నీటితో నిండుకోని అలుగుల మీద నుంచి కిందకు ప్రవహిస్తున్నాయి. కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించటంతో పాటు, గోదావరి శబరి నదుల ఎగువ ప్రాంతాల్లో పడిన వర్షానికి గోదావరి వరద ఉధృతి క్రమేనా పెరగటం ప్రారంభించింది. పెరుగుతున్న వరద ఉధృతిని చూసి గోదావరి శబరి నదుల పరివాహంలో ఉన్న లోతట్టు గ్రామాల ప్రజలు ఎక్కడ వరదలు వస్తాయా అని భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ప్రతిఏటా గోదావరి వరదలకు లోతట్టు గ్రామాల ప్రజలు నానా అవస్తలు పడాల్సి వస్తుంది. వరదలు సంభవించినప్పుడు సొంత ఇళ్లను వదిలి మూట ముల్లె సర్దుకొని, పిల్లాజల్లాతో ఎత్తైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో పరదాలతో గుడిసెలు వేసుకొని, విద్యుత్ సౌకర్యం లేక దోమకాటుతో నానా అవస్తలు పడాల్సి వస్తుంది, వరదల సమయంలో పడాల్సిన ఆబాధలు తలచుకొంటూ లోతట్టు గ్రామాల ప్రజలు భయంగుప్పిట్లో మగ్గుతున్నారు. ఇదిలా ఉండగా పెరుగుతున్న వరద ఉధృతి కి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది, పొంగుతున్న వాగులను ఎవరు దాటకుండా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పహారా కాస్తున్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి లాంచీలు, నాటు పడవలను సిద్ధంచేశారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నారు.





## ఆ పరమశివుడికి ఆరుద్ర నక్షత్రం రోజు ప్రత్యేక పూజలతో అలంకరణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలందుర్గాడ గ్రామంప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజున శ్రావణ మాసం, ,ఆరుద్ర నక్షత్రం, మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారుఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరుల మహాగణపతి పూజ, మహన్యాస పారాయణ ఏకాదశ ద్రవ్య మహా రుద్రాభిషేకం నిర్వహించి వివిధ రకాల పుష్పమాలలతోరామలింగేశ్వర స్వామి అలంకరణ చేసి సప్త హారతులు, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు ఆ ఆ పార్వతి పరమశివుడు దర్శించుకోవడం కోసం వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఆలయ సేవా సభ్యులు పర్యవేక్షణ చేశారు.

## నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తిని ఘనంగా సత్కరించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కోకో కోలా కంపెనీ వద్ద జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ యజమానులు ఈ సందర్భంగా ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించేందుకు విచ్చేసామని వారికి ధన్యవాదాలు తెలియజేశామని అదేవిధంగా రాజమండ్రి రోడ్ లో మా షాపులు 20 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులకు గురైన మాకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన తర్వాత మా షాపులు నిర్మాణానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన జ్యోతుల నెహ్రూకి జ్యోతుల నవీన్ కి మా షాపు యజమానులు అందరూ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కింతాడ రాజు, కందుకూరి రమణ, ముక్క రాజు, నాని, రమణ, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికల అనంతరం నుంచి ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కాయల మణికంఠ,బుదిరెడ్డి శ్రీనివాస్,పాలెం బాబీ, అంకం ఓం కృష్ణ,తుమ్మల మనోజ్, గంధం శ్రీను,డ్రిల్ మాస్టారు, అడబాల వీరబాబు,రేవూరి శ్రీను,తదితరులు పాల్గొన్నారు

## మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ను ఘనంగా సత్కరించిన మన్యం వారి పాలెం టిడిపి నాయకులు



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక జీవీఆర్ అపార్ట్మెంట్లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మన్యం వారి పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా యువ నాయకులు జీనుమణి బాబును మండల టిడిపి అధ్యక్షుడిగా నియమించిన సందర్భంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు విచ్చేసామని అన్నారు. మణిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాబోయే 2029 ఎన్నికల్లో మీ అందరి సహకారంతో మళ్ళీ ఘన విజయం సాధించేందుకు ఇప్పటినుంచి కష్టపడి పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోట్రూ కృష్ణ,పోట్రూ రాముడు, బొడ్డు బుజ్జి, కొండ్రపు ప్రసాద్, దేవర లోవ ప్రసాద్, తంగేళ్ళ కృష్ణ, గండికోట శ్రీను తదితరులు పాల్గొన్నార



ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏలేశ్వరం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత మేడం చే ఏలేశ్వరం ఆగ్జిలియం స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ ప్రమీల కి సత్కారం

# శుద్ధ గడ్డ కాలువ ఉగ్రరూపం .. వరదల్లో చిక్కుకున్న ఉన్న ప్రజలు

-బిక్కుబిక్కుమంటూ ప్రజల ఆర్తనాదాలు

-సిమ్మ చీకట్లో పిల్లాపాపలతో గర్భిణీ స్త్రీలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు.

-గొల్లప్రోలు మండలం రహదారులు రహదారులని జలమయం.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో అకాలవర్షంలో నష్టపోయిన రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు కరెంటు లేక మంచినీళ్లు లేక పిల్ల పాపలతో మూడు రోజులు నుంచి ఆర్తనాధాలతో కేకలు పెడుతున్న ప్రజలు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలో సుద్దగడ్డ చాటు కాలువకు వచ్చిన వరద ఉగ్ర ఉగ్రరూపం దాల్చింది పంట పొలాలు రహదారులు వరద నీరు ముంచితింది 2000 ఎకరాలు వరి పత్తి పంటకు నష్టం వాటిల్లింది ప్రాథమిక అంచనా వేశారు ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది గొల్లప్రోలు వద్ద గల శుద్ధగడ్డ కొండ కాలువకు చందుర్తి సెంటర్ వద్ద గల చాటు కాలువ ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి గొల్లప్రోలు పట్టణ శివ రా కొత్త కాలనీ వెళ్లే రహదారి జలమయం చిక్కుకుంది వరద నీటిలో నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వరదల కారణంగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో కరెంటు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు తప్పలేదు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని దాటి వెళ్లి తాగునీటి తెచ్చుకుంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు శుద్ధ గడ్డ కాలువకు తృత్తి పెరుగుతూనే ఉండడంతో గందరగోళం కల్పిస్తుంది. వరదల కారణంగా గొల్లప్రోలు సీతానగరం లక్ష్మాపురం చేబ్రోలు చందుర్తి తాడిపర్తి చిన్న జగ్గంపేట నీటి మునిగాయి. ఆ ప్రాంతంలో ఉన్న పంట పొలాలు 3000 ఎకరాలు వరి పత్తి కాయగూర పండ్లు పత్తి బెండకాయ టమాట మునిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు ఇందులో 2000 ఎకరాల పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ దారులు ప్రాథమికంచిన వేశారు. నష్టం మరింతగా పెరిగే



అవకాశం ఉందని అంటున్నారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జినికి నిచ్చిన వేసుకుని ఎక్కి బ్రిడ్జి దాటిన సిఐ శ్రీనివాస్ ఎస్సై రామకృష్ణ. సుద్ద గడ్డ కాలువలో చిక్కుకున్న జగన్ కాలనీ ప్రజలను సూచనలు తెలియజేశారు ఎవరో ఇల్లు విడిచి బయటకు రావద్దు ఇంట్లోనే ఉండండి అవసరమైతే మేము వచ్చి మీకు ఏది కావాల్సి తీసుకొని వచ్చి ఇస్తాం అంతేగాని ఎవరో ఇంట్లో నుంచి బయటకు రావద్దు మీ ప్రాణాలు జాగ్రత్త మీ పిల్లలు జాగ్రత్త అని చూసిన తెలియజేశారు..



## ఏలేశ్వరం పట్టణ ఆటో కార్మికులు ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణంలో శ్రీ సాయి దుర్గ భవాని,విజయ దుర్గ భవాని,జై దుర్గ భవాని యూనియన్లు ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆటో కార్మికులు మంగళవారం ఆందోళన తో కూడిన నిరసన చేపట్టారు. అనంతరం ఆటో కార్మికులు లింగవరం కాలనీ నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక తాసిల్దార్ కార్యాలయం నికి చేరుకొని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ల సభ్యులు విలేకరుల తో మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. .ప్రభుత్వం పై ఆధారపడ



కుండా ఉన్నత చదువులు చదివి మా కాళ్ళపై మేము నిలబడాలని ఉద్దేశంతో ఆటో ద్వారా జీవనోపాధి పొందుతు న్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు మేము వ్యతిరేకులము కాదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆటో కార్మికులకు కుటుంబాలు రోడ్డున పడకుండా న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కార్మిక వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొప్పుల నాగభూషణం, జోగా సత్తిబాబు,కూసి వసంత కుమార్,నీలి నాగేశ్వరరావు, నడికట్ల వెంకన్న, తనకాల శ్రీను, గేసాల ప్రసాద్, పొన్నగంటి కృష్ణ,మాదేపల్లి దొరబాబు,తాతపూడి పెద్ద, దొండపాటి నాగేశ్వరరావు తదితర ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 16వ నెంబర్ జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు చర్యలు..... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



### ప్రధానంగా జేవిఆర్ సెంటర్ వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 16వ నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి నుండి కిర్లంపూడి మండలం సోమవారం వరకు విస్తరించి ఉందని ఈ రహదారి వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్డు గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు ఆ ప్రమాదాల వల్ల ఐదు వేలకు పైగా ప్రజలు చనిపోతున్నారని , ముఖ్యంగా 2003 వ సంవత్సరంలో నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో గండేపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఒక వ్యక్తి నిలుపుదల చేసినందు వలన అదే వ్యక్తి కుటుంబం లో తర్వాత కాలంలో



అదే చోట 11 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని అన్నారు. ముఖ్యంగా జేవిఆర్ సెంటర్లో రోజు ప్రమాదాలను బారిన పడి అనేక మంది చనిపోతున్నారని కొద్ది రోజుల కిందట బలబద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా చనిపోవడం జరిగిందని, జేవిఆర్ సెంటర్ దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి త్వరీత గతిన పూర్తిచేసి, ప్రమాదాలు నివారించేందుకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జగ్గంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అటు ఇటు ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్లు డబల్ రోడ్లుగా విస్తరించి ట్రాఫిక్ జామ్ ను తగ్గించాలని అన్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ వారు తక్షణం స్పందించాలని అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గత్కారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేస్తామని అదేవిధంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే తాతాజీ, బద్ది సురేష్, పిలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శ్రీ శక్తి లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పై ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో బాలాజీ ,వాయుపుత్ర ఆటో యూనియన్ సంఘాలు,మత్సా శ్రీనివాస్,షేక్ రహీమ్, ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.మహిళలకు ఉచిత బస్సు పథకం వలన ఆటో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు నల్ల రిబన్లు ధరించి సుమారు 400 వందల ఆటోలు నిలుపుదల చేసి, ఆటో కార్మికులు ఈ నిరసనలో పాల్గొన్నారు.ఆటో కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలంటూ,ఆటో కార్మిక కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలంటూ నినాదాలు చేశారు. తమకు న్యాయం చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ.ప్రభుత్వ స్త్రీ శక్తి లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు ప్రభుత్వంపై ఆధారపడకుండా ఉన్నత చదువులు చదివి కూడా



మా కాళ్ళపై మేము నిలబడాలని ఆటో ద్వారా జీవనోపాధి, పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు మా ఆటో కార్మికులు వ్యతిరేకం కాదని అంటూ. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాయుపుత్ర, బాలాజీ, ఆటో యూనియన్ సభ్యులు సుమారు 300 మంది పాల్గొన్నారు...

## ఏలేశ్వరం టౌన్ వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో ఉత్తమ వీఆర్వో కిషోర్ కీ ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి ఉత్తమ విఆర్వో అవార్డు అందుకున్న అవసరాల కిషోర్ పలువురికి ఆదర్శప్రాయుడని ఏలేశ్వరం టౌన్ వైసీపీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు,రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు అన్నారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కలెక్టర్ సగిలి షన్మోహన్ మరియు ఇతర ముఖ్య అధికారుల చేతుల మీదుగా ఉత్తమ విఆర్వో అవార్డు పొందిన ఏలేశ్వరం విఆర్వో అవసరాల కిషోర్ ని వైఎస్ఆర్సిపి ఏలేశ్వరం టౌన్ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు,రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి ఆధ్వర్యంలో బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా టౌన్ వైసీపీ నాయకులు విఆర్వో అవసరాల కిషోర్ ఉత్తమ సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు,రివార్డులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దలే కిషోర్,సుంకర హైమావతి రాంబాబు,సామంతుల హైమావతి సూర్యకుమార్,కోరాడ రామలక్ష్మి ప్రసాద్,కో ఆప్షన్ సభ్యుడు వాగు బలరాం,పైలా విజయ్ కుమార్,దేగల చంద్రమౌళి,పేకల జాన్,దత్తి రాజా,లోగీసు శేఖర్,పట్టా సుబ్బారావు,టౌన్ వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట

2027 గోదావరి పుష్కరాలకు సంబంధించి చేపట్టాల్సిన పనులపై వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే బండారు మంగళవారం సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ జి.శ్రీనివాస్,పీఆర్ ఈఈ పి.రామకృష్ణారెడ్డి,ఆర్అండ్ బి ఈఈ బి.రాము,ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ సి.హెచ్.ఎన్.వి. కృష్ణారెడ్డి మరియు ఎలక్ట్రికల్ ఈఈ రాంబాబు పాల్గొన్నారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు,మరుగుదొడ్లు సౌకర్యలు ఏర్పాటు,విద్యుత్ లైన్లు,అప్రోచ్ రోడ్ల నిర్మాణం పై ప్రభుత్వనికి ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశించారు.



ప్రజాభూమి



బుధవారం,20,ఆగస్ట్ 2025

## బారీ వర్షాలు కారణంగా నదీపరివాహప్రాంతాలలో సహాయ చర్యలు: కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూలంగా ఒకవైపు భారీ వర్షాలు మరో వైపు గోదావరి నది పరివా హ ప్రాంతాలలో నుండి ఉధృతంగా వస్తున్న వరద మూలంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న నేపథ్యంలో సహా యక చర్యలకు ప్రభుత్వం సమాయత్తమైందని ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధి కారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి నది ఉధృతి కారణంగా నది తీర ప్రాంతం గ్రామాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లు ను గోదావరి ఏటి గట్టు వెంబడి బలహీన ప్రాం తాలలో ఇసుక బస్తాలు అమర్చి బలహీనంగా ఉన్న గట్లను బలోపేతం చేయాల ని ఆదేశించినట్లు తెలిపారు ఏటిగట్టు వెంబడి ఎటువం టి గండ్లు పడకుండా అప్రమ త్తంగా అధికారులు వ్యవహ రించాలన్నారు. భారీ వర్షా లు మూలంగా పల్లపు లోతట్టు ప్రాంతాలు జల మయం అయ్యే అవకాశా లు ఉన్నాయని. మరోవైపు గోదావరి వరద ఉధృతి పెరిగితే వీరిని సురక్షిత ప్రాంతాలకు లేదా పునరా వాస కేంద్రాలకు ముంపు బాధితులను తరలించేం దుకు వీలుగా పడవలు లైఫ్ జాకెట్లతో సహా సిద్ధం చేసుకోవడంతో పాటుగా గజఈతగాళ్లను మత్స్య శాఖ సహకారంతో నియమించి పోలీస్ యంత్రాంగం సమన్వ యంతో సహాయక చర్య లకు ఉపక్రమించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు లోతట్టు ప్రాంతాలలో ఉంటూ భారీ వర్షాలు, వరద పరిస్థితులను అంచనా వేసి వరద హెచ్చరికలకు అనుగుణం గా సహాయక చర్యలకు సంసిద్ధం కావాలన్నారు. వరద పరిస్థితుల నేప థ్యంలో అవసరమైతే ముంపు బాధితులకు ఆహారం సురక్షితమైన త్రాగునీరు పునరావాస కేంద్రాలలో వసతి వంటి సౌకర్యాలు కల్పనకు అధి కారులు సిద్ధపడాలని సూ చించారు. ఇప్పటికే అమలాపురం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధి కారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని ఆయన వెల్లడించారు.

## లో తట్టు ప్రజలు అప్రమత్తం కావాలి: ఆర్ డి ఓ కె మాధవి



ప్రజాభూమి అమలాపురం

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం కావాలని జిల్లా రెవిన్యూ అధికారి కొత్త మాధవి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని లంక ఆఫ్ తానేలంక, మామిడి కుదురు మండలం గురజాపు లంక సమీపంలో అప్పనపల్లి కాజు వే పాయింట్, అప్పనపల్లి రేవు ముంపు సంభవించే ప్రభా విత ప్రాంతాలలో ముమ్మిడివ రం మండలం రాజు పాలెంలో అక్రమ చేపల చెరువు తవ్వ కాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తూ అధి కారులతో కలిసి పర్యటించి ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి స్థానికంగా ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావర ణశాఖ, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ముందస్తు హెచ్చరికల కనుగుణంగా అన్ని మెలకువ లు ముందస్తు జాగ్రత్త చర్యలు పాటిస్తూ ప్రాణ ఆస్తి నష్టాలను జరక్కుండా అప్రమ త్తంగా ఉండాలన్నారు. మొదటి హెచ్చరిక వేలువడే అవకాశం ఉందని కావున పంచాయతీ రాజ్ రెవెన్యూ పోలీస్ అధికా రులు 24/7 అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు ముంపు ఏర్పడిన పక్షంలో జనజీవనానికి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులకు సూచించారు నివసించే గృహం స్థితిగతులు పరిగణనలో తీసుకొని ఏదైనా ఇబ్బం దులు ఉంటే సురక్షి తమైన ఎత్తైన ప్రాంతాలలో తాత్కాలిక నివాసం ఏర్పరచు కోవాలన్నారు. ముంపు ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు చేరుకునేందుకు బోట్లు ప్రభుత్వ పరంగా ఏర్పా టు చేయడం జరిగిందని, లైఫ్ జాకెట్లు ధరించి బోట్లలో ప్రయా ణించాలని గజ ఈతగాళ్లు రక్షక భటులు ముంపు ప్రాంతాల లో సహాయ సహకారాలు అంది స్తారన్నారు. కనీస ఆహారం, నివాసం నుండి ఎత్తైన, సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి మార్గా లను ముం దుగానే తెలుసు కోవాలన్నారు.వరదల సమ యం లో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కల్పించు కోవా లని ప్రభుత్వ విపత్తు నిర్వహణ బృందాల హెచ్చరికలను, ఆదేశా లను ఖచ్చితంగా పాటించాలని సురక్షిత ప్రాంతాలకు వెళ్లమని చెబితే ఆలస్యం చేయకుండా వెళ్లాలన్నారు.వరద నీటిలో నడవడం లేదా వాహనాల్లో వెళ్లడం చాలా ప్రమాదకరమ న్నారు. నదులు, కాలువలు దగ్గరకు వెళ్లవద్దనీ ప్రవాహం ఎంత బలంగా ఉందో అంచనా వేయడం కష్టతరమన్నారు వరద నీటితో కలుషితమైన ఆహారం, నీరు త్రాగవద్దని. బాటిల్డ్ వాటర్ లేదా వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని లేదా ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే నీటిని త్రాగాలని ఆమె స్పష్టం చేశా రు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వరదల వల్ల అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ వైద్యుడిని సంప్రదించడం వంటి చర్యలను పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి ఎన్ వి సత్యనారాయణ తాసిల్దారు సుభాష్ ఎంపీడీవో తాడి ఆచారి స్పెషల్ ఆఫీసర్ ఎస్ మధుసూదన్ , ఎంఈఓ శ్రీనివాసరావు డి ఎల్ డి వో వేణుగోపాల్ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హరిమనోవికాస్ కేంద్రంలో కిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం సమీపంలో ఈదరపల్లి పంచాయతీలో ఉన్న హరి మనోవికాస కేంద్రంలో మంగళ వారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కిమ్స్ వైద్యాదికారి డాక్టర్ పి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వ హించిన క్యాంపులో భాగంగా చిన్నపిల్లల వైద్యులు చర్మ వ్యాధులు ఫిజియోథెరపీ జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ టీం దివ్యాంగుల పిల్లలకు అన్ని రకముల స్పీచ్ ఎం ఆర్ ఆర్తో విభాగాలను పరీక్షించి మందులు ఉచితంగా అందించారు. 55 మంది దివ్యాంగుల పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరమైతే దివ్యాంగుల పిల్లలకు ఉచితంగా కిమ్స్ హాస్పిటల్ ఆపరేషన్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి మనో వికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్, డైరెక్టర్ ఎస్ రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి పుట్టిన రోజు

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబిపుట్టిన రోజు మంగళవారం ఆయన స్వగృహమునందు ఘనంగా నిర్వహించారు. ఎఐసిసి మెంబర్ చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కొత్తూరు శ్రీను, మండేల బాబి, సాలువా కప్పి పూలమాలవేసి కేక్ కట్ చేయించి బాబీకి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా బాబి వంటెద్దు వారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ గనికమ్మ అమ్మవారి ఆలయానికి మరియు గౌతమి మహర్షి గోశాల అభివృద్ధికి కమిటీలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ అయితా బత్తుల సుభాషిని, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి శ్రీ ముషిని రామకృష్ణ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాస్, వడ్డీ నాగేశ్వరరావు, సుగ్గ ప్రసాద్, పేరి శర్మ, ఏలేశ్వరపు రాధాకృష్ణ, వస్కా బాబు, పోలిశెట్టి హరిబాబు, బి ఏ జె డబ్ల్యూ రెడ్డి బాబు, రాయుడు రమణ, అప్పన రామకృష్ణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, జోగి అర్జున్ రావు, ఈతకోట సోమరాజు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాదవ్ పర్యటన పై బిజెపి శ్రేణులకు దిశ నిర్దేశం

ప్రజాభూమి ,రామచంద్రపురం.



ఆగస్టు 25 వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరగబోయే రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ పర్యటనలో భాగంగా నిర్వహించు ర్యాలీకి సంబంధించి డా:బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా బిజెపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ర్యాలీ సంబంధించిన పూర్తి కార్యాచరణను మరియు చేయవలసిన కార్యక్రమాలను ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ డా:బి.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా పెద్దలు నాయకులకు మండల అధ్యక్షులకు ఇన్చార్జిలకు ప్రధాన కార్యదర్శులకు మరియు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం నుండి బిజెపి మండల అధ్యక్షులు ఆకేటి శ్రీ కృష్ణ, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకట రావు పాల్గొన్నారు.



## ఇద్దరు మహిళకు రూ.40 వేలు ఆర్థిక సహాయం

### మంత్రి సుభాష్ చేతులు మీదుగా అందజేత

ప్రజాభూమి,కాజులూరు.



రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు మండలం జగన్నాథగిరి గ్రామానికి ఒక మహిళకు, కె గంగవరం మండలం శివల గ్రామానికి చెందిన మరో మహిళకు రూ. 20 వేలు చొప్పున మొత్తం రూ. 40 వేలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే బొజ్జపు మంగ, సన్నపు నాగమణి ఆర్థిక పరిస్థితి బాలేక ఇబ్బందులతో సతమతమవు తున్నారు. వీరిద్దరి దీనస్థితిని స్థానిక కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి తక్షణ సాయంగా చెరో రూ.20 వేలు చొప్పున చెక్కు ను ఆర్థిక సహాయంగా అందించారు. కష్టం అని తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో సహాయం చేసిన మంత్రి సుభాష్ కు మంగ, నాగమణితో పాటు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



## మంజేరు సొసైటీ రికార్డులు తనిఖీ చేసిన ఎంజిఎం.:ఎరువులు అమ్మకాల్లో అవకతవకలు.

### క్లాస్4 ఉద్యోగిని బాధ్యుని చేస్తూ సోమ్ములు రికవరీ అన్యాయంగా కట్టించారు బాధితుడు సత్యమూర్తి బాధితుడు సత్యమూర్తి ఫిర్యాదు మేరకు తనిఖీ.



ప్రజాభూమి, కాజులూరు.

మంజేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన అవకతవకలుపై కాకినాడ జిల్లా డిసిసిబి ఏజిఎం శ్రావణి సొసైటీలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె కాజులూరు మండలం మంజేరు గ్రామంలో సొసైటీ నందు సొసైటీలో జరిగిన, జరుగుతున్న పరిణామాలపై ఆరా తీసి రికార్డులను తనిఖీ చేశారు.వివరాల్లోకి వెళితే ఇక్కడ సొసైటీలో 2024-2025 సంవత్సరాని సంబంధించి రైతులకు అందించిన ఎరువుల అమ్మకాల్లో అవకతవకలు జరిగాయని సోసైటిలో క్లస్4 ఉద్యోగిగా పనిచేస్తున్న చిన్నారి సత్యమూర్తి ని బాధ్యుడిని చేస్తూ రూ.13.70 లక్షల నగదును సొసైటి సీఈవో రాజేష్ కట్టించారని చిన్నారి సత్యమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం సొసైటి రికార్డులు తనిఖీ చేశారు. అయితే ఈ విషయంలో ఇప్పటికే గత వారం రోజుల క్రితం తాళ్లరేవు డిసిసిబి బ్రాంచ్ కి చెందిన మేనేజర్ కాశీ విశ్వనాథం, సూపర్వైజర్ రామకృష్ణ లు విచారణ జరిపారు. ప్రస్తుతం జిల్లా డిసిసిబి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏజీఎం శ్రావణి రికార్డులు తనిఖీ చేసి బాధితుడు సత్యమూర్తి నుండి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో విచారణ ఇంకా పూర్తిగా లేదని ఏజిఎం శ్రావణి సందర్భంగా తెలిపారు. ఈతనికిలో తాళ్ళరేవు డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ కాశీ విశ్వనాథం, సూపర్వైజర్ రామకృష్ణాలు పాల్గొన్నారు.

**బెదిరించి అన్యాయంగా కట్టించారు సత్యమూర్తి.**

చిన్నారి సత్యమూర్తి మాట్లాడుతూ ఎరువుల అమ్మకాలలో రూ. 13.70లక్షలు తేడా వచ్చిందని చెప్పి తక్షమే ఆనగదు నీవే కట్టాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని కార్యాలయంలో బెదిరించి, భయభ్రాంతులకు గురి చేసి తననుండి సొమ్ములు కట్టించినట్లు సత్యమూర్తి పేర్కొన్నారు. రూ.3లక్షలు లోన్ మంజూరు చేసి మొత్తం రూ.13.70లక్షలు తనని బాధ్యుడుని చేస్తూ అన్యాయంగా కట్టించారని సత్యమూర్తి తెలిపారు. ఆరు నెలల వ్యవధిలో సుమారు 3లారీల లోడ్ ను తానొక్కడినే ఎలా తరలిస్తానని సత్య మూర్తి ఈసందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. తనను కావాలనే తాళ్ళరేవు సొసైటీకి పంపించి గోడౌన్ తాళం సీఈవో రాజేష్, కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఉంచుకుని ట్రాక్టర్లలో ఎరువులను తరలించారని బాధితుడు సత్యమూర్తి ఆరోపించారు. కేవలం ఆరు నెలల్లో వచ్చిన ఎరువులకి ఇక్కడ జరిగిన అవకతవకలుపై తేడా వచ్చిన సొమ్ముల్ని గమనించి దీనిపై ప్రత్యేక ఎంక్వైరీ చేయాలని సత్యమూర్తి ఈసందర్భంగా ఉన్నతాధికారులను కోరాడు.సీఈఓ రాజేష్ పై పులారోపణలు. సొసైటీలో తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించినప్పటికీ సంవత్సరాలు గడిచిన ఎటువంటి రసీదులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని సీఈఓపై పలువురు రైతులు ఆరోపణ చేశారు.అయితే ఇది కేవలం ఎరుగవులలోనే కాకుండా సొసైటీలో రైతులు తీసుకున్న రుణాలుపై, సొసైటీలో సొమ్ములు సైతం పక్కదారి పట్టించారని గత ఐదారు సంవత్సరాల నుండి అవకతవకలు చోటు చేసుకున్నాయని వీటిని కూడా దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో ప్రత్యేక ఎంక్వయిరీ వేయించి చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు పలువురు డిమాండ్ చేశారు.

**నిబంధనలకు లోబడి పనిచేశాం సీఈవో రాజేష్.**

తనపై సత్యమూర్తి, రైతులు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదు. 2024- 25 సంవత్సరంలో స్టాకు వెరిఫికేషన్ చేస్తుంటే గోడౌన్ లో ఉన్న స్టాక్, రిజిస్టర్ లో నమోదైన స్టాక్ కు రూ.13.70 లక్షలు తేడాను గమనించడం జరిగిందన్నారు. తక్కువ వస్తున్న మొత్తం నగదుని కట్టాలని చెప్పడంతో తాను మూడు దఫాలుగా చెల్లిస్తానని చెప్పి చెల్లించడం జరిగింది అన్నారు. తన తండ్రి పేరు 3లక్షలు లోన్ ఇచ్చి రికవరి చేయడం జరిగిందని తెలిపారు.

## సేవ జీవిత ఆశయంకావాలి: డాక్టర్ చప్పిడి.

ప్రజాభూమి,కాజులూరు.



సేవను జీవిత ఆశయంగా చేసుకుంటే మంచిదని మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత మానవ సేవకు వినియోగిస్తే జన్మ సార్థకం అవుతుందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు రాజ్యసభ ఎంపీ శ్రీ సానా సతీష్ బాబు జన్మదిన పురస్కరించుకొని ఎందరు పాలెం గ్రామంలో కొప్పిశెట్టి నాగబాబు ఆధ్వర్యంలో జన్మదిన శివ కేకును కట్ చేసి ఉచిత వైద్య శిబిరము ప్రారంభించడం జరిగింది ఈ శిబిరంలో సుమారు 120 మందికి రక్తపోటు మధుమేహ పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగింది అలాగే ఇంద్ర పాలెం ఎలిమెంటరీ స్కూల్లో పిల్లలు అందరికీ పండ్లు బిస్కెట్స్ చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా ఇంద్రపాలెంలో ఉన్న అమ్మ వృద్ధుల ఆశ్రమంలో కూడా పండ్లు పంపిణీ చేయడం జరిగింది . సానా సతీష్ బాబు మరిన్ని ఉన్నత పదవులు చేయాలని పేదవారికి అండగా నిలవాలని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి ఆకాంక్ష%శీ%చారు కొప్పి శెట్టి నాగబాబు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో సాన సతీష్ ఉంటున్నారని చెప్పారు కార్యక్రమంలో చెల్లుబోయిన ప్రకాష్ నాగరాజు శ్రీరాములు స్వామి నగర్ మాజీ ఎంపిటిసి కొండా వినాయక సాయి రాయుడు శ్రీను కాళ్ల శ్రీను తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## భూగర్భ జలాలు స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### పెద్ద ఎత్తున ఫామ్ పాండ్లు , సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ లో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, హార్టికల్చర్ విభాగం, సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు, భూగర్భ జలాలు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో భూగర్భ జలాలు స్థాయి పెరిగేలా సంయుక్త నివేదికలు అందజేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, చేపల చెరువులు, పట్టణ ప్రాంతాల్లో బోర్వెల్స్ రీచార్జ్ చేసిన వివరాలను జల శక్తి అభియాన్ జల సంచాయ జల భాగీధర్ ( జె ఎస్ జె బి) పోర్టల్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో సోక్ పిట్స్, ఫామ్ పాండ్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని, చిన్న సన్నకారు రైతుల పంట పొలాల్లో ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్లు చేపట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. పెద్ద రైతుల పొలాల్లో కూడా వీటిని విస్తృతంగా అమలు చేయడానికి వారిని భాగస్వామ్యం చేయాలని సూచించారు.సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టుల అమలు సందర్భంగా డ్రిప్ ఇరిగేషన్ పథకం లబ్ధిదారుల పొలాల్లో తప్పనిసరిగా ఫామ్ పాండ్లు ఏర్పాటు చేయాలని, వారికి అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. పట్టణ ప్రాంతాల్లో బోర్ వెల్స్ వద్ద రీచార్జ్ పాయింట్లు ఏర్పాటు చేసి, భూగర్భ జలాలను భద్రపరచాలని స్పష్టం చేశారు. అనపర్తి, బిక్కవోలు, రాజమండ్రి రూరల్, రాజానగరం, నల్లజర్ల, దేవరపల్లి, ఉండ్రాజవరం మండలాలతో పాటు మెట్ట ప్రాంతాల మండలాల్లో కూడా భూగర్భ జలాలు నిల్వలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్, డ్వామా ఆధ్వర్యంలో గృహ నిర్మాణాల లేఅవుట్లలో కూడా సోక్ పిట్స్ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు సిద్ధం చేసుకోవాలని సూచించారు.హార్టికల్చర్ సాగు విస్తీర్ణం పెంచడం, రూఫ్టాప్ గార్డెన్స్ ప్రోత్సాహం పై దృష్టి పెట్టాలని, రైతులతో హార్టికల్చర్ అధికారులు సమావేశాలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. పెద్ద రైతులతో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు గ్రామ స్థాయిలో వాటర్ సరఫరా చేసే క్రమంలో రాజమండ్రి రూరల్ మండలం పరిధిలో అన్ని బోర్ వెల్స్ రీ చార్జీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డ్వామా పిడీ ఎ. నాగమహేశ్వరరావు, ఏపీఎంఐపిపి పిడీ ఏ. దుర్గేష్, గ్రౌండ్ వాటర్ డీడీ వై. శ్రీనివాస్, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్. మల్లికార్జున రావు పాల్గొన్నారు



## గ్రామ పరిశుభ్రత పౌరులందరి బాధ్యత: డిపిఓ రాజ్యలక్ష్మి

### పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

మండలంలో పంచాయతీలలో పరిశుభ్రతా కార్యక్రమాలు, స్వామిత్వ పథకం అమలు పరిస్థితిని తెలుసుకునేందుకు జిల్లా డిపిఓ రాజ్యలక్ష్మి ప్రత్యేక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా గంగపేరూరు, చిన్నకొత్తపల్లి, ఇబ్రహీంపేట గ్రామాలను సందర్శించి స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. డిపిఓ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ రోజువారీగా పకడ్బందీగా జరగాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు గ్రామ పరిశుభ్రత పౌరులందరి బాధ్యత అని ప్రతి ఇంటి నుంచి చెత్త సకాలంలో సేకరించే విధంగా కూలీలు, వాహనాలు, డస్ట్‌బిన్ల వినియోగం సమర్ధవంతంగా ఉండాలని ఆదేశించారు. పరిశుభ్రత ఉంటేనే ప్రజలు ఆరోగ్యవంతంగా జీవిస్తారని, వ్యాధులను అరికట్టడంలో శుభ్రత కీలకమని గుర్తుచేశారు. అలాగే స్వామిత్వ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ పథకం కింద పంచాయతీలలోని ప్రతి ఇంటికి కొలతలు వేసి, వాటి ఆధారంగా ప్రాపర్టీ కార్డులను యజమానులకు అందజేస్తామని తెలిపారు. దీని వలన గ్రామ ప్రజలకు ఆస్తులపై న్యాయబద్ధమైన హక్కులు లభిస్తాయని, ఆస్తి వివాదాలు తగ్గి గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రటరీలు, సచివాలయంలోని ఇంజనీర్లు కలిసి సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ప్రజలతో మాట్లాడిన డిపిఓ "గ్రామ పరిశుభ్రత కేవలం పంచాయతీ బాధ్యత కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, నిర్ణీత ప్రదేశాల్లో వేస్తే గ్రామం శుభ్రంగా ఉంటుంది. పరిశు




భ్రత పాటిస్తేనే శుభ్ర గ్రామం-ఆరోగ్య గ్రామం సాధ్యమవుతుంది. అదే విధంగా స్వామిత్వ పథకం ద్వారా మీకు అందించే ప్రాపర్టీ కార్డులను భద్రపరచుకోవాలి" అని సూచించారు. ఈ పర్యటనలో ఈ ఓ పి ఆర్ డి ప్రసాద్, గంగపేరూరు పంచాయతీ సెక్రటరీ సౌజన్య, సాలాబాద్ పంచాయతీ సెక్రటరీ చంద్ర తదితరులు పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే చెత్త సేకరణ, స్వామిత్వ పథకాలు సమర్ధవంతంగా అమలవుతాయని డిపిఓ స్పష్టం చేశారు.

## పంట నమోదు తప్పనిసరి

### మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులమండలంలోని పెద్ద రంగాపురం గ్రామ ములో మండలవ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ లో ముఖ్యమైన పంట నమోదు కార్యక్రమాన్ని రైతులందరు రైతు సేవ సిబ్బంది ని సంప్రదించి తమవంతు బాధ్యత గా చేపించు కోవాలని ఆయన తెలిపారు. ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంట పంట నమోదు చేయాలని తెలిపారు. పంట నమోదు చేపించుకొన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగుమందులు పిచికారి చేసుకున్నట్లయితే ఖర్చులు ఆదా అవు తుంది అదేవిధంగా పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. క్రాప్ ఇన్సూరెన్సు గడువు ఈ నెల 30 వరకు పొడిగించారు కనుక రైతులందరు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసా య మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పత్తి పంటకు నీమాస్త్రం చిన్న పురుగు లు గుడ్డు నివారణ కొరకు రెండు వందల లీటర్ల డ్రమ్మును తీసుకుని వాటిలో 10 కేజీల మెత్తగా నూరి న వేపాకును, 10 లీటర్ల మూత్రాన్ని రెండు కిలోల పేడను మిగిలినది నీటిని నింపి నీమాస్త్రాన్ని తయారు చేయడం జరిగింది అన్నారు . ఈ తయారుచేసిన 48 గంటల తర్వాత నీమాస్త్రాన్ని పొలానికి ఏ పంటకైనా యధావిధిగా పిచ్చిగారి చేసుకోవచ్చు వాటి వల్ల రసం పీల్చే పురుగులు గుడ్లు నివారణ చేయవచ్చు అని రైతులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిడిఐ సుభాని బీ, లక్ష్మీదేవి, జయలత, ముని లక్ష్మి రైతులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

### లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్లు

### ఫోటోగ్రాఫర్ల వృత్తి గతుకుల రహదారి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో ఫోటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న అమ్మ స్టూడియోలో లూయిస్ డాగురే చిత్రపటానికి అధ్యక్షుడు అల్లా బకాష్, మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, గౌరవ అధ్యక్షులు శీను, ప్రసాదు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఒక పదం చదివితే కొన్ని గంటలే గుర్తుంటుంది ఏదైనా ఒక పనిచేసినా కొన్ని రోజులు మాత్రమే గుర్తుంటుంది. అదే ఒక ఫోటో దిగితే చివరి స్థాయి దాకా గుర్తుండిపోతుంది అని వారన్నారు. ఒక్క ఫోటో 100 మాటలకు అర్థం చెబుతుంది. అటువం టి ఫోటోలు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. అందమైన మోముల్లో కళకళలను భద్రంగా బంధిం చే ఛాయా చిత్రకళ జీవన దృశ్యం మసకబారుతుం దని వారన్నారు. ఫోటోగ్రఫీని వృత్తిగా స్వీకరించి టెక్నాలజీ, అత్యాధునిక హెచ్ డి, మిర్రర్ స్వయం ఉపాధి మార్గమైన వృత్తిలో ఫోటో గ్రాఫర్ జీవిస్తు న్నారు అన్నారు. తొలుత అద్భుత కళానైపుణ్యత తో కూడిన చేతి వృత్తిగా జీవనమైన ఫోటోగ్రఫీలో ఆటో ఫోకస్ కెమెరాలు అందుబాటు ఉండేవి అన్నారు. అత్యాధునిక పరిజ్ఞానం, కంప్యూటర్ల వ్యవస్థ ప్రవేశించడంతో ప్రస్తుతం అదే జీవనోపా ధిగా ఉన్న వృత్తిఫోటో గ్రాఫర్ల వర్గాల్లో ఆందోళన చెలరేగింది అని వారన్నారు. గత లో ఫోటోగ్రఫీకి ఎంతో ప్రాధాన్యత కొన్నేళ్ళుగా డిజిటల్ ఫోటోగ్రఫీ రాజ్య జీవనోపాధి కోసం వేలాది మంది.. రంగాల్లో రాజ్యమేలుతున్న డిజిటల్ కెమెరాలు ప్రవేశంతో శ్రమ తగ్గి ఆర్థిక వ్యయం విపరీతంగా పెరిగి పోయిం ది అని వారన్నారు. గతంలో స్నేహితులతో



బంధు వులతో తీసుకున్న ఫోటోలను ఆల్బమ్లో భద్రప రచుకొని గుర్తుకువచ్చినప్పుడు వాటిని చూసుకుం టూ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు అన్నారు. కానీ టెక్నాలజీ మారడంతో సెల్ ఫోన్లు, లాప్టాప్ లు రావడంతో ఫోటోగ్రాఫర్ల బతుకు గతుకుల రహదారి గా మారిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, హరి, ప్రసాదు,షాకీరు ,భాష, శివ, యోగి, రఘు, జగన్ మోహన్ రెడ్డి, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రి కొలువుతీరిన అభయ ఆంజనేయ స్వామి

### పూజలు నిర్వహించిన భక్తులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కదిరి రోడ్డు డంపింగ్ యార్డ్ సమీపంలోని గుట్టలో రాత్రికి రాత్రి అభయ ఆంజనేయ స్వామి కొలువయ్యారని, ఉదయాన్నే పలువురు ఆ నోట ఈ నోట భక్తులకు తెలియగా, భక్తులు అక్కడికి వెళ్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాయా కర్పూరం సమర్పించారు. వివరాల్లోకి వెళితే స్థానికుల సమాచారం మేరకు అభయ ఆంజనేయ స్వామి ఇక్కడ కొలువయ్యాడని చుట్టుపక్కల గ్రామాలకు తెలియడంతో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని జైశ్రీరామ్,జై జైశ్రీరామ్, జై హనుమాన్ అంటూ పూజా కార్యక్రమాలు చేశారు .ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శ్రావణమాసంలో మంగళవారం ఆంజనేయస్వామి ఈ విధంగా కొలువై దర్శనం ఇవ్వడం శుభ పరిణామమని భక్తుల సహాయ సహకారాలతో శ్రావణమాసానికి పురస్కరించుకొని శనివారం అన్నదాన ప్రసాద కార్యక్రమాలను చేపడతామని వారు తెలిపారు. అంతేకాకుండా అక్కడ ఆలయం నిర్మిస్తే బాగుంటుందని పలువురు ప్రజలు భక్తులు హిందూ సంఘాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ ఆంజనేయ స్వామి ఇక్కడ ఉన్నట్టుండి కొలువు తీరడం పులివెందుల చుట్టుపక్కల గ్రామాలకు మంచి జరుగుతుందని చుట్టుపక్క గ్రామాల ప్రజలు భక్తులు తమ అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలి రావా లని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

### - వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఫోటో, వీడియో గ్రాఫర్లు

ప్రజాభూమి, వేంపల్లె



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వేంపల్లి పట్టణంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో మంగళవారం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫోటోగ్రఫీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని అసోసియేషన్ సభ్యులు గుర్తు చేశారు. అనంతరం రాజీవ్ నగర్ కాలనీ లో ఉన్న అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వీట్స్, పండ్లు అందజేశారు. ఫోటో గ్రఫీ అసోసియేషన్ వీడియో గ్రాఫర్స్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండిజిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ :ఐ.జి., ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

### నో టు డ్రగ్స్, ఎస్ టు లైఫ్

### వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పిలుపు

ప్రజాభూమి, రాజమహేంద్రవరం




తాను రాజమహేంద్రవరం వాసినే అని, మహనీయులు జన్మించిన రాజమహేంద్రవరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థుంతా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, డ్రగ్స్ సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని ఐ.జి. ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ వీక్, ఈగల్ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, ఐ.జి. ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ ఐ.పి.ఎస్., ఎస్పీ కె నగేష్ బాబు, సౌత్ జోన్ డిఎస్పీ భవ్యశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి హాజరై నన్నయ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ.జి. రవికృష్ణ మాట్లాడుతూ తాను రాజమహేంద్రవరంలో పుట్టి, పెరిగానని, ఇక్కడే విద్యాభ్యసం పూర్తి చేసానని రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. . డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కు ఈగల్ కృషి చేస్తుందని, సుమారు 40 వేల విద్యా సంస్థల్లో ఈగల్ కమిటీలు నియమించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సైబర్ స్పేస్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నేటి టెక్నాలజీ యుగంలో భయం, దురాశ, వ్యామోహం, అవమానం వంటివి సైబర్ నేరాల పెరుగుదలకు కారణాలు అవుతున్నాయని చెప్పారు. ఎక్కువ మంది నేరగాళ్ళ సైబర్ స్పేస్ లో ఉన్నారని యువత అవగాహన కలిగి తల్లిదండ్రులకు, పెద్దలకు సమాజానికి అవగాహన కల్పించాలని చెప్పారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఏ సమాచారం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం అందించాలన్నారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ బారినపడి ఆత్మహత్యలు చేసుకున్నవారు అనేక మంది ఉన్నారని ఉదాహరణలతో వివరించారు. విశ్వవిద్యాలయంలోని విద్యార్థులంతా గ్రంథాలయాన్ని పూర్తిగా ఉపయోగించు కోవాలని, అధ్యాపకుల మార్గదర్శకంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన యాంటీ రాకింగ్ వీక్ ప్రోగ్రామ్స్ విజయవంతంగా జరిగాయని, ఈ కార్యక్రమాల్లో ప్రముఖుల ఉపన్యాసాలు విద్యార్థులకు అవగాహనను మరియు స్ఫూర్తిని కలిగించాయని అన్నారు. "నో టు డ్రగ్స్, ఎస్ టు లైఫ్" నినాదంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఈగల్ ఎస్పీ కె నగేష్ బాబు మాట్లాడుతూ భయంలోను, అభద్రత భావంలోను మనుషులు జీవించకూడదని, ఆనందంగా జీవితాన్ని గడపాలన్నారు. అనవసరమైన విషయాల్లో యువత కాలాన్ని గడుపుతూ పెడదారిని నడుస్తున్నారని చెప్పారు. ఆనందకరమైన జీవితానికి అర్థం తెలియక యువత అనర్థాలు ఎదుర్కొంటున్నారని, ఆకర్షణలకు గురై జీవితాలను మధ్యలో ముగిస్తున్నారని చెప్పారు. మహనీయుల జీవితాలోని ఉదావారణలను తెలియజేస్తూ జీవితాన్ని ఉన్నతంగా మల్చుకోవాలని సూచించారు. సౌత్ జోన్ డీఎస్పీ భవ్యశ్రీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో తాము పట్టుకున్న గంజాయి కేసులో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులే దురకడం దురదృష్టకరమన్నారు. చిన్నతనం నుండి చెడు అలవాట్లుకు గురై బైక్స్ దొంగతనాలు, గంజాయి రవాణా వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. యువత అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్, సైబర్ నేరాలకు సంబంధించిన ఎటువంటి సమాచారం అయిన తమకు తెలియజేయాలని సూచించారు.

తరువాత ఐ.జి. రవికృష్ణ సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి అంశాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులతో డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటామని, వాటి జోలికి పోమని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఈగల్ ఆంధ్రప్రదేశ్ రూపొందించిన డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, సౌత్ జోన్ డీఎస్పీ భవ్యశ్రీ, ఈగల్ డిఎస్పీ పి సూర్య మోహన్ రావు, న్యాయాధికారి నందెపు నాగేంద్రరావు, స్టూడెంట్ ఆఫర్స్ డీన్ ఆచార్య ఎన్. ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జన సురక్ష భీమా పథకం ఎంతో ఉపయుక్తం

### ఏపీ గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీధర్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఆంధ్ర గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన జన సురక్ష బీమా పథకం ఎంతో ఉపయుక్తమని బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీధర్ పేర్కొన్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ స్థాయి నమోదు ప్రక్రియను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్షతోపాటు జీవనజ్యోతి యోజన పథకం కూడా ప్రవేశ పెట్టార న్నారు. సురక్ష బీమా పథకం ద్వారా సుమారు 2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే జీవనజ్యోతి యోజన బీమా పథకం ద్వారా సుమారు 2 లక్షల రూపాయల వరకు సాధారణ భీమా వర్తిస్తుందన్నారు. జీవనజ్యోతి యోజన పథకానికి సంబంధించి 18 నుంచి 50 సంవత్స రాలు, అలాగే జన సురక్ష బీమా పథకానికి సంబంధించి 18 నుంచి 70 ఏళ్లలోపు వయస్సు కలవారు అర్హులు అన్నారు. ఎంతో ప్రాయోజిత మున్న జన సురక్ష, జీవనజ్యోతి బీమా యోజన పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు కిషోర్ కుమార్ రెడ్డి, శశిధర్, లింగాల మండల సీసీ లింగారెడ్డి, ఆర్పీలు హేమలత, లక్ష్మీదేవి , పందిళ్ళ పల్లి సూర్యనారాయణ రెడ్డి,పందిళ్ళపల్లి నారాయ ణ రెడ్డి, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి కొరకు ర్యాలీ




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ శాంతి కొరకు గాంధీ విగ్రహం నుండి పూలంగళ్ల సర్కిల్లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మానవతా డైరెక్టర్ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మానవతా చైర్మన్ డివి కొండారెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ గాంధీ విగ్రహం నుండి పూలంగల వరకు పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు కొనసాగింపజేసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం మానవతా సమస్త ద్వారా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ర్యాలీకి నివేదిత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి మురళి నాయక్‌ను కలిసిన టిడిపి నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మురళి నాయక్ ను లింగాల మండల టిడిపి ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి సంజీవరెడ్డి ఆయనతో మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన ఉత్తమ పోలీస్ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జడ్పిటిసి ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిపించడం చాలా గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయండి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని మారుతి థియేటర్ సమీపంలోని పోస్ట్ ఆఫీస్ పక్క సందులో వర్షపు నీరు వస్తే ఇళ్లలోకి వెళ్లాలంటేనే నరకం కనిపిస్తుంద ని ఆ ఏరియా ప్రజలు అంటున్నారు. వర్షం పడితే డ్రైనేజీ పొంగి వర్షపు నీరుతో సహా బురదమయమై సందులో నిలబడుతున్నాయని దీంతో బయటికి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వారంటు న్నారు. ఇప్పటికే ఎంతోమంది ఈ దావలో కింద పడిన సంఘటనలు కూడా ఉన్నాయని వారంటు న్నారు. ఎన్నోమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసిన ఇక్కడికి వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేయలేదని వారంటు న్నారు. వస్తున్నారు మురుగునీరు తొలగిస్తున్నారు. వెళ్తున్నారని వారు అంటున్నారు. వర్షం వస్తే నీళ్లు పక్కకు వెళ్లే దానికి దారి లేకపోవడంతో ఇక్కడే నిలిచిపోతున్నాయని వారంటున్నారు. ఈ నీరు నాలుగు ఐదు రోజులు ఇక్కడే నిలుచున్నడంతో దోమల అభివృద్ధి చెంది రోగాలు డెంగ్యూ, మలేరి యా, టైఫాయిడ్, వంటి వ్యాధులు ఎక్కడ వస్తా యో అని వారంటున్నారు. మున్సిపల్ అధికారులు శాశ్వత చర్యలు చేపడతామని ఇంతవరకు చేపట్ట లేదని వారు వాపోతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# ప్రజాభూమి

**ప్రకాశం,తిరుపతి జిల్లా** 8

**బుధవారం, 20,ఆగస్ట్ 2025**


## ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా అన్నదానం

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ సుబ్బారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మార్కాపురం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం స్థానిక గడియార స్తంభం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి మార్కాపురం సిఐ సుబ్బారావు ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్ అంకమరావులు ప్రారంభించారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక క్షణం జరిగిన సంఘటన చిరకాలం గుర్తుండాలంటే అది ఫోటోతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటోగ్రాఫర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ దొంత వెంకటేశ్వర్లు గౌడ్, గద్దం నాగరాజు బాబి, శివమణి, నారాయణరెడ్డి, గూటూరి సురేష్ కుమార్ శ్రీకాంత్, పుల్లారావు, శివ హరి శ్రీనివాస్ రెడ్డి, బద్రి, హిమ ము వెంకీ, చెన్నయ్య, రమేష్ పవన్ దిగి పర్తి రమేష్ భారీ సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

### మానవత సేవా స్వచ్ఛంద సంస్థ

## మెడికల్ డైరెక్టర్‌గా గంగిశెట్టి నియామకం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పొదిలిలో జరిగిన మానవత శాఖ నూతన భవనం మరియు ఫ్రీజర్ బాక్స్ లు ప్రారంభోత్సవం సందర్భంగా మానవతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ రామచంద్రారెడ్డి వారి ఆదేశానుసారం నూతన జిల్లా అధ్యక్షుడు ఎలమంద రెడ్డి అధ్యక్షతన సోమిశెట్టి శ్రీనివాసులు వారి పర్యవేక్షణలో. మానవతా సేవ సమస్త జిల్లా మెడికల్ డైరెక్టర్ గా గంగిశెట్టి కిరణ్ కుమార్ ను ఏమిస్తూ ప్రకటన చేశారు ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను ఎంతో బాధ్యతతో నిర్వహిస్తానని మానవతా సేవ సంస్థను ప్రకాశం జిల్లాలో అన్ని మండలాల్లో ను గ్రామాల్లోనిఉండేటట్లు చూస్తానని ఆయన అన్నారు

## కరాటే లో జిల్లా పరిషత్

## బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సిద్ధార్థ కరాటే అకాడమీ ఒంగోలులి వారు ఆగస్టు 17న ఒంగోలులో నిర్వహించిన జిల్లా.స్థాయి. కరాటే.పోటీలలోమార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలవిద్యార్థినులు .అండర్ 17 లో కుమితే విభాగంలో పదో తరగతి విద్యార్థిని తంగిరాల సౌజన్య ప్రథమ స్థానం.అండర్ 17 లో కటలివిభాగంలో పదవ తరగతి విద్యార్థిని పిన్నిక వెంకట కౌశల్య ప్రథమ స్థానం మరియు కుమితే విభాగంలో తృతీయస్థానం..అండర్ 14 లో కట విభాగంలో 8వ తరగతి విద్యార్థిని పిన్నిక వెంకట కళ్యాణి ప్రథమ స్థానం మరియు కుమితేలి విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు.సోమవారం నాడు ఒంగోలులో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ రెఫరీ వెంకటేశ్వరరావు, సిద్ధార్థ కరాటే అకాడమీ కార్యదర్శి మండవసుబ్బారావు చేతి మీదుగా మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన సౌజన్య, కౌసల్య, కళ్యాణి లను, ముఖ్యంగా వారికి తర్ఫీదునిచ్చిన కరాటే మాస్టర్ శ్రీనివాసుల రెడ్డి, తోట ప్రసాద్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బందిఅభినందించారు.

## ఫోటోగ్రాఫర్లను అన్ని విధాలా ఆదుకోవాలి

### -ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వివిధ కార్యక్రమాల్లో ఫోటోలు తీసి వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్న ఫోటో, వీడియో గ్రాఫర్లను అన్ని విధాలా ఆదుకోవాలని ఆ సంఘం నాయకులు కోరారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందూపురం ఫోటో, వీడియో మిక్సింగ్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత మేళాపురం సర్కిల్లో ఉన్న పంచముఖ వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి డిఎస్పీ మహేష్ పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో అక్కడి నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. ర్యాలీలో ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఇందులో భాగంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఎన్నో వ్యయప్రాయాసాలకు ఓర్చి జీవనోపాధి సాగిస్తున్నామని, ప్రభుత్వం తమ కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్లకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవాలన్నారు. అలాగే ప్రభుత్వ సబ్సిడీ పథకాలను ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నాగరాజు, శ్రీనివాసులు, గంగారాం, గంగాధర్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రైనేజీ కాలువలపై ఉన్న ర్యాంపులు తొలగించి శుభ్రం చేయండి: కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి,తిరుపతి



నగరంలోని పలు ప్రాంతాల్లో ఇండ్లు, దుకాణాల ముందు డ్రెయినేజీ కాలువలపై నిర్మించిన ర్యాంపులు, మెట్లు తొలగించి కాలువలు శుభ్రం చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు 32, 36 వార్డుల్లో కే.కె.లేఔట్, దొడ్డాపురం స్ట్రీట్, గిరిధర్ దాస్ లేన్, యాదవ వీధి, నిమ్మకాయల వీధి తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, శైలజ, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలువురు కాలువలపై మెట్లు, ర్యాంపులు కట్టడంతో మురుగు నీరు వెళ్ళడం లేదని, చెత్తకుప్పలు తొలగించడం లేదనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం, ఆరోగ్య శాఖ విభాగం అధికారులు సమన్వయం చేసుకుని ర్యాంపులు, మెట్లు తొలగించి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. యాదవ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కేజెక్స్ స్కూల్ సందులో చెత్త కుప్పలు ఉండడంతో సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. అలాగే ప్రజల నుండి వచ్చిన వినతుల ఆయా విభాగాల అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని అన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

## ఆంజనేయపురం వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 20 ఎర్రచందనం దుంగలు..!

### - రెండు కార్లు స్వాధీనం..ఒక స్మగ్లరు అరెస్టు..

ప్రజా భూమి, చంద్రగిరి: (తిరుపతి)




కరకంబాడీ-మామందూరు మార్గంలో ఆంజనేయపురం వద్ద వాహనాల తనిఖీల్లో 20 ఎర్రచందనం దుంగలు పట్టుబడగా, రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్ టీమ్ సోమవారం రాత్రి నుంచి మామందూరు రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున రెండు కార్లు వేగంగా వస్తుండగా, అడ్డుపడి ఆపారు. ఒక వాహనం లోని డ్రైవర్ పారిపోగా మరో వ్యక్తిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా, వాటిలో 20 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వ్యక్తిని కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి గా గుర్తించారు. దుంగలు, వాహనాలతో సహా పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లాటరీ పద్ధతిలో బార్లకు అనుమతి -గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

### నిబంధనలు పాటించాల్సిందే -ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నూతన బార్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు హిందూపురం ఎక్సైజ్, ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన వెల్లడించారు. హిందూపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల హిందూపురం మున్సిపాలిటీ, అలాగే దాని పరిధి దాటి సుమారు 03 కిలోమీటర్లు వరకు మొత్తం 04 నూతన బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోగా అందులో ఒక బార్ గీతా కులాలకు కేటాయించగా మూడు బార్లను జనరల్ వర్గాలకు కేటాయించినట్లు తెలిపారు. అందులో 50 వేల జనాభా కంటే అధిక జనాభా ఉన్న హిందూపురం ప్రాంతాలలో రూ.55 లక్షలుగా ప్రభుత్వ ధర నిర్ణయించగా ఒక్కొక్క బార్ కు నాలుగు దరఖాస్తులు, ఒక్కొక్కొ దరఖాస్తు రూ.5 లక్షలుగా నిర్ధారించినట్టు చెప్పారు. ప్రస్తుత కొత్త బార్ల పాలసీ ప్రకారం రూ.55 లక్షలుగా ఉందని తెలిపారు.బార్ల కొత్త పాలసీ ప్రకారం బార్లను వేలం పద్ధతిలా కాకుండా, లాట్ల డ్రా పద్ధతి ఆధారంగా కేటాయించడం జరుగుతుందన్నారు. గత2022%-%25 బార్ పాలసీ సమయంలో, జనాభా స్లాబ్‌ను బట్టి దరఖాస్తు రుసుములు రూ.5 లక్షలు, రూ.7.5 లక్షలు, రూ.10 లక్షలుగా నిర్ణయించ బడ్డాయిఃచగా కొత్త విధానంలో బార్‌లకు రూ.5 లక్షల ఏకరీతి అప్లికేషన్ ఫీజుతో పాటు రూ.10 వేల ప్రాసెసింగ్ ఫీజును మాత్రమే అమలు చేస్తున్నట్టు తెలిపారు. కొత్త బార్ లైసెన్స్ ఫీజులు గతంలోని బార్ల అధిక వేలం బిడ్‌ల కంటే చాలా తక్కువగా ఉంటాయన్నారు. నూతన బార్ వ్యాపార సమయం ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు (14 గంటలు) పని వేళలు, అదనంగా 3 గంటల వ్యాపార సమయంగా ఉంటుందన్నారు. పాత బార్ వ్యాపార వేళలు ఉదయం 11 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మాత్రమే ఉండేదన్నారు.గతంలో బార్ల మొత్తం లైసెన్స్ ఫీజు ఒకే వాయిదాలో చెల్లించాల్సిఉండగా ప్రస్తుత ఫీజు ఆరు వాయిదాలలో చెల్లించవచ్చని సీఐ తెలిపారు. బార్ – అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను గతంలో మద్యం కొనుగోలు సమయంలో మద్యం డిపో నందు చెల్లించేవారని, ప్రస్తుత మద్యం దుకాణాల మాదిరిగానే అదే ధరకు మద్యం కొనుగోలు చేసి, తరువాత (నిర్దిష్ట గడువు తేదీ నాటికి) బ్యాంక్ గ్యారెంటీతో చెల్లించే ఆర్థిక వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. అలాగే బార్ల లైసెన్స్ పొందిన 15 రోజుల్లోపు లైసెన్స్ దారులు రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వ్యాపారులు ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీన లాటరీ పద్ధతి ద్వారా బార్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆన్ లైన్ దరఖాస్తులను పుట్టపర్తి ఎక్సైజ్, ప్రొఫెషన్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని సీఐ లక్ష్మీ దుర్గయ్య వివరించారు.

### జిల్లాలో 30 వేల వికలాంగుల పెన్షన్ రద్దు అన్యాయం- సిపిఎం..!

ప్రజాభూమి ,చంద్రగిరి: (తిరుపతి)




తిరుపతి జిల్లాలో 30 వేల వికలాంగుల పెన్షన్లు రద్దు చేయడాన్నీ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజుమరియుకమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తా ఉంది. వెంటనే రద్దు చేసిన పెన్షన్లను యధావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.మేము పాలనలోకి వస్తే మెరుగైన పెన్షన్ అందిస్తామని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చారు. దానికి భిన్నంగా నేడు అత్యంత నిరాదరణకు గురైన వికలాంగుల పెన్షన్ల మీద, ఇటువంటి చర్యలు తీసుకోవడం వారిని ఇబ్బంది పెట్టడం, వీధులు పాలు చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పటికే సమాజంలో అనేక అవమానాలకు చీదరింపులకు గురవుతున్న వికలాంగులను ఈ విధంగా ప్రభుత్వం చూడడం సరైన పద్ధతి కాదు. వికలత్వం యొక్క శాతము తక్కువగా ఉన్నదని గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెన్షన్ పొందుతున్న వారిని కూడా రద్దు చేయడం దుర్మార్గం. డాక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చి 60 శాతం 70 శాతం వికలత్వం ఉన్నవారిని కూడా 35, 40 శాతానికి తగ్గించి నేడు పెన్షన్ కి అర్హులు కాదని చూపడం ఒక కుట్ర తప్ప మరొకటి కాదు. ఒకవేళ వారి వికలత్వాన్ని పరిశీలించాల్సి వస్తే పెన్షన్ ఆపకుండా వారిని ప్రత్యేక టీం ద్వారా వారి వికలత్వాన్ని అంచనా వేసి వారికి నిర్ణయాన్ని తెలిపి ఆ తర్వాత పెన్షన్ ఆపాలి తప్ప ,ఎటువంటి హెచ్చరిక లేకుండా ,ఈ విధంగా చేయడం అంటే వారి కుటుంబాల్లో బాధను మిగిల్చడం తప్ప ,ఇంకొకటి కాదు. వెంటనే 30 వేల పెన్షన్ ని పునరుద్ధరించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. లేని పరిస్థితుల్లో వికలాంగుల ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు ప్రత్యక్షంగా పాల్గొంటుందని తెలియజేస్తున్నాం. ఇతర రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వికలాంగుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తున్నది .



## అద్వాన స్థితిలో ఆర్టీసీ బస్టాండ్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం డివిజన్ కేంద్ర ప్రాంతంగా ఎంతో ఆదాయం కలిగిన ఆర్టీసీ బస్టాండ్ అద్వాన స్థితిలో దర్శనమిస్తుంది. చిన్నపాటి చిరుజల్లులకే ఈ విధంగా ప్రయాణికులు కాలు పెట్టాలంటేనే గందరగోళ పరిస్థితులు దాపరించాయి. ఆర్టీసీ అధికారులు ఆదాయం పైనే గురి పెడుతున్నారే తప్ప ప్రయాణికుల సౌకర్యాలను, గాలికి వదిలేసారని, పట్టించుకున్న పాపను పోవడంలేదని ప్రయాణికులుగగోలుపెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ,బస్టాండును ఆధునికరించాలని కోరుతున్నారు.

## రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రధమ వార్షికోత్సవం శుభాకాంక్షలు

### రెండు రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటీ శంకర్ కు ఘన సన్మానం.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %ఆ% తెలంగాణ" స్థాపించిప్రథమసంవత్సరంవిజయవంతంగా పూర్తి చేసుకోవడంజరిగింది ..సంవత్సరకాలంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మన్ననలు.పొందడంజరిగింది. .పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ప్రతిభను కనబరచిన పేద రజక విద్యార్థిని , విద్యార్థులకు 28 మంది కి దాతలు అందించిన సహకారంతో ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ప్రతి నెలలో రెండు రోజుల పాటు వివిధ జిల్లాల్లో రజక కమ్యూనిటీకి చెందినవారిని కలిసి ఆత్మీయ సమావేశంలో కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి చదువు పరంగా అవసరమైన సహకారం గురించి వారి విజ్ఞప్తిని తెలుసుకోవడం జరిగింది..ఉన్నత చదువులు చదువు తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు ఉచిత గైడెన్స్, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది..రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రభుత్వ పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు ఆన్లైన్లో , ప్రత్యక్షంగా కొన్ని ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింది.సెప్టెంబర్ నెలలో చిట్యాల ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలను చేయడం జరిగింది..డిగ్రీ , పీజీ వంటి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ.అవకాశాల.కోసంఎదురుచూస్తున్న వారి నుండి వారి విజ్ఞప్తిలను స్వీకరించడం జరిగింది. త్వరలోవారికి.పరిష్కారమార్గాలను చూపించడం జరుగుతుందనీ శంకర్ ఒక ప్రకటన తెలిపారు..వివిధ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినవారు , వివిధ ఉద్యోగ ఉపాధ్యాయుల, వారి సహకారంతో ప్రతి సంవత్సరం కూడా పేద విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్స్ ను అందించడం జరుగుతుందనీ రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %ఆ% తెలంగాణ రాష్ట్రాల వ్యవస్థాపక అధ్యక్షులు దేవలూటి శంకర్ తెలిపారు. కూఅధ్యక్షులు శంకర్ తో పాటు టి ఆర్ ఆర్ ఎస్తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక, ఉపాధ్యక్షుడు సంబరాజు కుమార్ , రజక విద్య సేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ %ఆ% ప్రధాన కార్యదర్శి కల్లగుంట్ల బ్రహ్మయ్య ఉన్నారు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు పేద విద్యార్థులు, తల్లిదండ్రులు లేని విద్యార్థుల కోసం విద్యాపరమైన విషయాలు చర్చించడం కోసం ఈ నెంబర్స్ నీ ఏర్పాటు చేశామని అవసరమైన వారు ఈక్రిందినెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవలసిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 8096646072 / 6304330529

## కోల భీమునిపాడు కొత్తపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది

### అధిక వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు పై రైతులకు అవగాహన ఏవో

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కోల భీమునిపాడు, కొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతినకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. కంది లో వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు తీసివేయాలి,3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటర్ నీటిలో కలిపి మొక్కలు తడిచేలా పిచికారీ చేయాలి. పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి. పెరుగుదల దశలో ఉన్న పత్తి అధిక వర్షాలకు గురైనప్పుడు 30 కిలోల యూరియా,15 కిలోల మ్యూ రేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయాలి. వర్షాలు తగ్గాక సాఫ్ లేదా కంపానియన్ అనే శిలీంధ్ర నాశని మందును 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వర్షాలు తగ్గిన 3-4 రోజుల తర్వాత వరుసల మధ్య భాగాన్ని గుంటకతో సేద్యం చేయాలి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677